17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

అనంతపురం | శ్రీ సత్యసాయి

గురువారం | 08 ఫిబ్రవరి 2024 | పేజీలు 13

ఎన్నికల నిర్వహణ సన్నాహాలను

# వేగవంతం చేయండి.

**ఇంటి పట్టా లబ్ధిదారులకు వేగవంతంగా రిజిస్ట్రేషన్ పనులకు కృషి చేయండి.**

**ఈవీఎం, ఎన్నికలసామగ్రి పంపిణీ కేంద్రం సిద్ధం.. : జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు.**

ధర్మవరం మేజర్ న్యూస్ :



ఎన్నికల నిర్వహణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఇంటి పట్టా లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం పనులకు అధికారులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. కలెక్టర్ అరుణ్ బాబు గురువారం ధర్మవరంలో ఆకస్మికంగా పర్యటించారు. తొలుత పట్టణంలోని గుట్ట కింద పల్లె లో గల మోడల్ స్కూల్ ను సందర్శించారు. ఆ పాఠశాల గదులను, పరిస్థితులను వారు క్షుణ్ణంగా పరిశీలించి ఈవీఎం మరియు ఎన్నికల సామాగ్రి పంపిణీని

మిగతా 3లో

కింది నుండి పై అధికారి వరకు అందరికీ వాటాలే..

# సు.. రైస్..! పిడిఎస్



ఆ... వ్యాపారానికి ఆయన అలవాటు పడ్డాడు. మొదట్లో సాఫీగానే సాగింది. కింది స్థాయి అధికారులు ఒక్కొక్కరిగా పై వరకు వాటాలు ఇవ్వడం మొదలు పెట్టాడు. దీన్ని గమనించిన ఓ లెన్స్ ఉన్నతాధికారి ఇక్కడి నుండి బదిలీపై వెళ్లేటప్పుడు మూడో కంటికి తెలియకుండా మూత తీసి రెండో కంటికి తెలియకుండా తాళాలు ఆయన చేతిలో పెట్టాడు. ఈ చేతులు మారడంలో ఆ వ్యవహారం బయటపడకుండా మళ్లీ బహిరంగ వ్యాపారం చేసుకునేలా రూ.లక్షలలోనే పెద్ద మొత్తంగా ముడుపులు అందించాడన్న బహిరంగ ఆరోపణలు మూట కట్టుకున్నాడు.

## ఎవరైనా డోంట్ కేర్ బహిరంగంగా వ్యాపారం

అనంతపురం మేజర్ న్యూస్:



ఏంది ఈ కథ అనుకుంటున్నారా.. అదేనండి బాబు సు.. రైస్ ఏ పిడిఎఫ్ రైస్.. అర్థమై ఉంటుంది. ఎవరైనా డోంట్ కేర్ బహిరంగంగా వ్యాపారం జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల స్టోర్ డీలర్లు మొదలు స్టాక్ పాయింట్ వరకు పేదలకు అందకుండా చేజారుతున్న బియ్యం పక్కదారి పడుతోంది. ఇదే కాక ఇంటింటికి వెళ్లి రూ.15 నుండి 20 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. ఆ ప్రభుత్వ బియ్యమంతా యదేచ్ఛగా పలు ప్రాంతాల్లోకి చేరుకొని అక్కడ సన్నబడి ఇతర రాష్ట్రాలకు రూ,30 ఆ పైనే అమ్మబడుతుందని తెలిసింది. ఈ వ్యవహారం అంతా ఆ శాఖలకు చెందిన పలువురు అధికారులకు తెలిసినప్పటికీ ఎవరికివారు చేతులు తడుపుకొని మౌనంగా ఉండడం పలు విమర్శలకు తావిస్తోంది. ఫలితం సామాన్యులకు అందాల్సిన మోతాదు బియ్యం కోతపడడమే. పై నుండి కింద వరకు అందరికీ వాటాలు ఉండడంతో అనంత రూరల్ పరిధిలోని ఓ వ్యక్తి ఎవరైనా నాకు డోంట్ కేర్ అన్నట్లుగా బహిరంగంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని సమాచారం.

### వ్యాపారం కేరాఫ్ పంగల్ రోడ్డు

ఆ ప్రాంతం అందరికీ తెలుసు. పేదలకు అందాల్సిన ప్రభుత్వ బియ్యం చేజారి సన్నబడేందుకు ఆ ప్రాంతానికే పోతుంది అన్న విషయం అధికారులకు తెలుసు. ఎన్నిసార్లు పలువురు నిజాయితీ అధికారులు దాడులు చేసినా వారినీ కాసులతో బుజ్జగిస్తున్నారే కానీ చౌక బియ్యం దొడ్డిదారి రవాణా మాత్రం చెక్ పెట్టే అధికారి కనిపించడం లేదు.

మిగతా 04 ››



వైసీపీ దొంగ ఓట్లను

# తొలగించాలి

- లేనిపక్షంలో ఆందోళన నిర్వహిస్తాం
- **ఆర్డీఓకు వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల**

ధర్మవరం మేజర్ న్యూస్ :

ధర్మవరంనియోజకవర్గంలో ఓటరు జాబితా తప్పులతడకగా తయారు చేశారని, అధికార పార్టీ నాయకులు చేర్పించిన దొంగ ఓట్లను తొలగించకుండా అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆరోపించారు. బుధవారం దొంగ ఓట్ల అంశంపై ఆర్డీఓవెంకట శివారెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. నియోజకవర్గంలో చాలా చోట్ల వైసీపీ దొంగ ఓట్లను చేర్పించిందని, దీనిపై విచారణ జరిపి వాటిని తొలగించాలని గోను గుంట్ల డిమాండ్ చేశారు. నకిలి ఓట్ల వివరాల ను మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల ఆధారాలతో సహా ఆర్డీఓకు నివేధిం చారు. త్వరగా వాటిని తొలగించి పారదర్శకంగా ఓటరు జాబితాను తయారు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందన్నారు ఆయన ఆర్డిఓ దృష్టికి తీసుకెళ్లారు. గతం నుంచి కూడా దొంగ ఓట్ల విషయంపై పిర్యాదులు చేస్తూనేఉన్నామని, అయినప్పటికి ఏ మాత్రంస్పందన లేకుండా పోయిందని ఆయన ఆర్డీఓకు వివరించారు. ఓటరు జాబితాను మరోసారి పరిశీ లించి పారదర్శకంగా తయారుచేస్తామని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్లకు ఆర్డీఓ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిష్ రాజు అరవింద రెడ్డి చిలకం సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శోకసంద్రం మధ్య...

పోలీసు లాంఛనాలతో

# గణేశ్ అంత్యక్రియలు

- **హాజరైన బెటాలియన్ డీఐజీ వెంకటేశ్వర్లు**
- **గాలిలోకి కాల్పులు జరిపి నివాళులర్పించిన బెటాలియన్ సిబ్బంది**

ధర్మవరం మేజర్ న్యూస్ :



14వ బెటాలియన్ కానిస్టేబుల్ గణేశ్ అంతక్రియలు బంధువులు, శ్రేయోబిలాషుల శ్లోకసంద్రం మధ్య పోలీసు లాంఛనాలతో అం తక్రియలు బుధవారం నిర్వహించారు. అమరవీరుడు గణేశ్ అంతక్రియలు సొం తూరైన ధర్మవరంలోని గుట్టకందపల్లి వద్ద జరిగాయి. ఈ అంతక్రియలకు బెటాలియన్ డీఐజీ వెంకటేశ్వర్లుతోపాటు సిబ్బంది హాజరై

02

ఏ.ఎం.సి అధికారుల

# నిర్లక్ష్యం

**నగరంలో పర్యావరణానికి తూట్లు**

**సిబ్బంది తెలిసినా తెలియనట్టు మిన్నకున్నారా..?**

అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :



చట్టాలు అధికార పక్షానికి చుట్టాలుగా మారుతాయని చెప్పడానికి అనంత నగర పాలక సంస్థ పరిధిలోని వరుసగా పెద్ద వృక్షలు నరుకుతున్న పట్టించుకోలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### వివరాలలోకి వెళితే

నగరంలో 43 డివిజన్ 5 వ రోడ్డులో భారీ వృక్షము కూల్చివేతే నిదర్శనం. అధికార పార్టీ నేతల అండదండలతో కొంతమంది

మిగతా 08 ››

## పోలీసు లాంఛనాలతో గణేశ్ అంత్యక్రియలు

మొదటి పేజీ తరువాయి



అధికారిక లాంచనాల మధ్య నిర్వహించారు. బుధవారం ఉదయం అక్కడికి చేరుకున్న బెటాలియన్ సిబ్బంది మొదట గణేశ్ భౌతికాయానికి నివాళులర్పించారు. అనంతరం భౌతికాయాన్ని శాస్త్రోక్తకంగా అంతక్రియల వద్దకు మోసుకెళ్లారు. బెటాలియన్ సిబ్బంది పాడేమోసి మిత్రుడు గణేశ్ పట్ల తమకున్న సాన్నిహిత్యాన్ని చాటుకున్నారు. అందరిలో కలిసిమెలసి పోయే తమ మిత్రుడు తమకు ఇక దూరమయ్యాడన్న భాదను వారు వ్యక్తం చేశారు. గణేశ్ వీరమరణం పొందిన స్నేహితుడుగా ఎప్పుడూ మా మదిలో ఉంటారని తోటి సిబ్బంది పేర్కొన్నారు. అంతక్రియల సందర్భంగా పోలీసు శాఖ గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి నివాళులర్పించారు. డీఐజీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... గణేశ్ ఉద్యోగ భాధ్యత తీసుకున్నప్పటినుంచి వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందేవారన్నారు. ఎక్కడ డ్యూటి వేసిన అక్కడ తమ విదులను సక్రమంగా నిర్వహిసూ ఉన్నతాధికారుల దృష్టిలో ప్రత్యేక స్థానాన్ని పొందుతున్న గణేశ్ వీరమరణం పొందడం మమ్మల్ని ఎంతో బాదించిందన్నారు. గణేశ్ కుటుంబానికి పోలీసు శాఖ పూర్తీగా అండగా ఉంటుందని బావిస్తున్నానన్నారు. అంతకు మునుపు గణేశ్ చివరి చూపుకోసం పలువురు బారీఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు. గణేశ్ మృతదేహాన్ని అంతక్రియలకు తరలించేముందు కుటుంబసభ్యుల రోధన పలువురిని తీవ్రంగా కలచివేసింది. ఎప్పుడు నవ్వుతూ నవ్విస్తూ కలిబిడిగా ఉండేగణేశ్ మమ్మల్ని విడిచి పోతున్నాడంటూ భార్య, తల్లితోపాటు సమీప బంధువులు బోరున విలపించారు. పసివయస్సులో ఉన్న పిల్లలు ఇద్దరు తండ్రి మృతదేహం వద్ద చూస్తూ ఉండటం పలువురిని తీవ్రంగా బాధించింది.

## సిపిఐ గ్రామ నూతన కమిటీ ఎన్నిక



**శింగనమల మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని చేనేతమధు అధ్యక్షతన సిపిఐ నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగనమల నియోజకవర్గం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి, ఏపిరైతుసంఘము జిల్లా అద్యక్షులు డి చిన్నప్ప యాదవ్ ముఖ్యఅథితులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రైతులు అనావృష్టి వలన పూర్తిగా పెట్టుబడీ పెట్టిపంటలను దెబ్బతిన్నాయన్నారు. తక్షణమే ఆదుకోవాలని 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ఏపీ రైతు సంఘం( సిపిఐ) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తునమహ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ మహా ధర్నా కార్యక్రమం వచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంకటరెడ్డి, మధు యాదవ్ బయన్న చిదంబరప్ప దస్తగిరి మధు రెడ్డి రవీంద్ర రెడ్డి నూర్ భాషా నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన సీఐ



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని రాయల్ చెరువు రైల్వే క్రాస్ వద్ద బుధవారం యాడికి సిఐ నాగార్జున రెడ్డి పోలీస్ సిబ్బంది పలు వాహనాలను తనిఖీ నిర్వహించారు. అంతేకాక డ్రైవర్లకు డ్రైవింగ్ పై అవగాహన ఉండాలని వారు లైసెన్స్ ఉందా కలిగి ఉండాలని అంతేకాక ఏదైనా ప్రమాదాలు జరిగితే ఇన్సూరెన్స్ పరిహారం బాధితులు కందాలంటే సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని దీని దృష్టిలో ఉంచుకోవాలని వాహన యజమానులు కూడా ఎన్నికల దృష్టిలో ఉంచుకొని వాహనాల్లో ఎలాంటి మారణాయుధాలు కానీ అధిక డబ్బు అక్రమంగా తరలించడం గాని చేస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఎం నాగార్జున రెడ్డి వాహనదారులకు తెలిపారు.

## పట్టణంలో తాగునీటి సమస్యను నిరసిస్తూ... నేడు తెదేపా ఆందోళన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో గత వారం రోజులుగా తాగునీటి సరఫరా స్తంభించి పోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారు ఎదుర్కొంటున్న తీవ్రమైన తాగునీటి సమస్యను నిరసిస్తూ నేడు తెదేపా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టి తమ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్, మండల కార్యదర్శి జంగడి గోవిందు ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం 10 గంటలకు తెదేపా నాయకులు, కార్యకర్తలు స్థానిక పార్టీ కార్యాలయానికి చేరుకోవాలని తెలిపారు. పార్టీ కార్యాలయం నుంచి తెదేపా ఆధ్వర్యంలో శ్రేణుల ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లాలని అన్నారు. అక్కడ ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు వినతి పత్రం అందించి, కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్, కార్యదర్శి జంగిడి గోవిందు పిలుపునిచ్చారు.

## వైసిపి ప్రభుత్వ మోసంపై అనంతలో నిరుద్యోగుల ఆగ్రహం

### ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వేలాది మంది ర్యాలీ




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఖాళీ పోస్టుల భర్తీలో వైసిపి ప్రభుత్వం మోసంపై అనంతలో నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐవైఎఫ్, ఏపీ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం నగరంలోని స్థానిక టవర్ క్లాక్ నుంచి నిరుద్యోగులతో కలిసి సప్తగిరి సర్కిల్ వరకు చేపట్టిన ర్యాలీకి ఏఐఎస్ఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు.అనంతరం సప్తగిరి కూడలిలో మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీ నిరుద్యోగ జేఏసీ కో కన్వీనర్ పవన్ యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళ్లాయి స్వామి లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 15లక్షల పైగా నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తుంటే కేవలం 6,100 పోస్టులు మాత్రమే భర్తీకి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం చేయడం డీఎస్సీ అభ్యర్థుల్లో తీవ్ర అసంతృప్తిని గురిచేసిందని జగన్ పై మండిపడ్డారు.2019 ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పిఅధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్ళగా నిరుద్యోగులకు ఆశ చూపించి మెగా దగా చేయడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రంటిస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని దుమ్మెత్తి పోశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని డీఎస్సీ నోటిఫికేషన్ ప్రతి ఏడాదికి విడుదల చేస్తామని మెగా డీఎస్సీ ద్వారా 23వేల పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చి మరవడం సిగ్గచేటన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక గడచిన నాలుగున్నర సంవత్సర కాలంలో ఏ ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోగా నిరుద్యోగులు ఐదేళ్లగా ఐదు సంవత్సరాలుగా కోచింగ్ సెంటర్లలో స్టడీ సర్కిల్ల చుట్టూ తిరుగుతూ హాస్టల్లో ఉంటూ డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారన్నారు.ఈ సమయంలో ఈ దగా డీఎస్సీ ద్వారా అభ్యర్థులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారని మెగా డీఎస్సీ ఇవ్వకపోతే జగన్ బటన్ నొక్కుతారు అని ఎద్దేవా చేశారు.నిరుద్యోగులు రిటన్ బటన్ నొక్కాడానికి కూడా రెడీగా ఉన్నారనీ గుర్తుచేశారు.23వేల మెగా డీఎస్సీ ఉద్యోగాలను భర్తీ చేయకపోతే నిన్ను గద్దెదించడానికి కూడా నిరుద్యోగులు వెనుకాడరన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య,ఏఐవైఎఫ్ నాయకులు మోహన్,కొట్రీస్, ధనుంజయ, శ్రీకాంత్, సకీల్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉమామహేష్, మంజు, పవన్, రారాజు, అశోక్, సునీల్, నిరుద్యోగ యువతీ యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### చింతపండు విక్రయ రైతులకు

## మౌలిక వసతులు కల్పించండి



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణం స్థానిక మార్కెట్ యార్డ్ నందు చింతపండు విక్రయానికి వచ్చిన రైతులకు, మహిళలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని న్యాయవాది, రాయదుర్గం వినాయక ఉత్సవ సమితి అధ్యక్షులు మరియు రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాప రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించారు. మార్కెట్ యార్డులో చింతపండు విక్రయించేందుకు వచ్చిన రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా చింతపండు వేలంపాటను ఆయన పరిశీలించారు. ముఖ్యంగా అనేక మంది రైతులు మాట్లాడుతూ వారి వారి గ్రామాలలో సాగునీటి సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో గత ఏడాది కన్నా ఈ ఏడాది చింత ఫల సాయం తక్కువగా వచ్చినట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటలలో నీరు నిల్వ ఉన్నట్లయితే బాగుండేదన్నారు. కావున ఆయా గ్రామాల్లోని చెరువులు కుంటల్లో నీరు నిల్వ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెట్ యార్డ్లో చింతపండు విక్రయానికి వచ్చిన రైతులకు అదే రోజు గిట్టుబాటు ధర లభించని యెడల సమయంలో అక్కడే బస చేసి మరుసటి రోజు వారి పంటను విక్రయించుకునే సదుపాయం లేదన్నారు. దీంతో సరుకు తీసుకువచ్చిన రోజే వేలంలో ఎంత ధర పలికితే ఆ ధరకే చింతపండు విక్రయించి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పంటను విక్రయించేందుకు వచ్చినా మహిళా రైతులకు కనీసం మరుగుదొడ్డి సౌకర్యాలు కూడా లేవన్నారు. ఈ విషయంపై గౌని ప్రతాప రెడ్డి మార్కెట్ యార్డ్ సెక్రటరీ శ్రీనివాసులుతో మార్కెట్ యార్డ్ లో కనీస వసతులు కల్పించాలని, రైతులకు దళారుల వేలంపాట దారి నుంచి గాని రైతులకు అనుగుణంగానే, చింతపండుకు లాభదాయకమైన గిట్టుబాటు ధరలోనే వేలం నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు మార్కెట్ యార్డ్ సెక్రటరీ సానుకూలంగా స్పందించి మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో మార్కెట్ యార్డు సెక్రటరీకి గౌని ప్రతాపరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...

### మరొకరికి తీవ్ర గాయాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణ శివారు అనంతపురం బళ్ళారి జాతీయ రహదారి రాములమ్మ గుడి సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరికి గాయాలైన ఘటన చోటు చేసుకుంది. బుధవారం రాత్రి 7 గంటల సమయంలో ఆమిద్యాలకు చెందిన దాసరి రామన్న (45) ఉరవకొండ నుంచి ఆమిదాలకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా కోనాపురానికి చెందిన వంశీ మరో ద్విచక్ర వాహనంలో ఉరవకొండకు వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో దాసరి రామన్న అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి వంశీ తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. మృతి చెందిన దాసరి రామన్న మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలోని శివగారానికి చేర్చారు. గాయపడిన వంశీ నీ ఉరవకొండ ఆసుపత్రిలో వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించి, మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు కలేకుర్తిలో జరుగు బీసీ గర్జనకు తరలిరండి - జనసేన కన్వీనర్ రవి కుమార్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని కలేకుర్తి గ్రామంలో నేడు గురువారం సాయంత్రం నాలుగు గంటలకు జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కలయికతో జయహో బీసీ గర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ మండల కన్వీనర్ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రవికుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి కార్యక్రమంలో ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయహో బీసీ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గంగవరం సమీపంలో 22గొర్రెలను ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని దుండగులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని గంగవరం గ్రామ పొలాల సమీపంలో బాల వెంకటాపురం గ్రామానికి చెందిన ఆదినారాయణ అనే వ్యక్తివి 22 గొర్రెలను గుర్తు తెలియని దుండగులు రాత్రి ఎత్తుకెళ్లారు. ఉదయమే గొర్రెల కాపరి గొర్రెల మందులోకి వెళ్లి చూడగా 22 గొర్రెలు, పొట్టేలు లేవని గుర్తించి పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఎస్ఐ శివకు ఫిర్యాదు చేయడమైనది. ఈ విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడతామన్నారు, 22 గొర్రెలు, పొట్టేలు దొంగలించడంతో రెండు లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

### బాధిత మహిళకు
## అరుదైన ఏ బి నెగిటివ్ రక్తం అందించిన దాత



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి బళ్లారి ఆసుపత్రిలో ఆపదలో ఉన్న మహిళకు బుధవారం అరుదైన ఏబీ నెగిటివ్ రక్తాన్ని అందించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు దాత సుధాకర్. కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్న గౌసియా రోడ్డు ప్రమాదంలో బైకు మీద నుంచి కిందకు పడి ఆమె ఎడమ చేయి విరిగిపోయింది. వైద్యులు ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్ కోసం ఏబీ నెగిటివ్ రక్తం అవసరమని బాధితురాలు బంధువులకు తెలిపారు. వారికి అరుదైన ఏ బీ నెగిటివ్ రక్తం ఎక్కడ దొరకకపోవడంతో ఆపద్బాంధవ వ్యవస్థాపక అధ్యక్షులు వేల్పుల మురళి కి సమాచారం అందించారు. మురళి ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులు రేణుమాకులపల్లి సుధాకర్ కు తెలిపారు. స్పందించిన ట్రస్ట్ సభ్యులు సుధాకర్ హుటాహుటిన బళ్లారికి వెళ్లి గోపి బ్లడ్ బ్యాంకు నందు తన అరుదైన ఏ బీ నెగిటివ్ రక్తాన్ని అందజేశారు. బాధిత గౌసియా కుటుంబ సభ్యులు రక్తదాత సుధాకర్ కు, ఆపద్బాంధవ ట్రస్టు అధ్యక్షులు వేల్పుల మురళికి ధన్యవాదములు తెలిపారు.

## ఎన్నికల నిర్వహణ సన్నాహాలను వేగవంతం చేయండి.

మొదటి పేజీ తరువాయి



ఇక్కడ ఇక్కడే ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మోడల్ స్కూల్ నుండి అన్ని పోలింగ్ బూతు కేంద్రాలకు ఈవీఎంతోపాటు ఎన్నికల సామాగ్రిని పంపాలని వారు తెలియజేశారు. తదుపరి తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ వెంకట శివారెడ్డి, తాసిల్దార్ రమేష్, మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్, ఎంపీడీవో కార్యాలయ ఏవో. అబ్దుల్ నబీ, డి.ఎస్.పి శ్రీనివాసులు,సర్వేయర్ల అధికారులతో వారు సమావేశాన్ని నిర్వహించి, ఎన్నికల గడువు తేదీ దగ్గర పడుతున్నందున నియోజకవర్గంలో అన్ని ఎన్నికల ప్రక్రియ పనులు వేగవంతంగా అయ్యేలా చూడాలని వారు ఆదేశించారు. అన్ని పోలింగ్ బూత్ కేంద్రాలు ఓటర్లకు అనుకూలంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి తప్పిదాలకు తావు ఇవ్వరాదని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేసుకొని ఓటు హక్కు పొందేలా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఫారం-6,7,8 లలో క్లైములను పారదర్శకతతో విచారణ జరిపి న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఎటువంటి పరిస్థితుల్లో పొరపాట్లకు, నిర్లక్ష్యానికి తావు ఇవ్వరాదని సూచించారు. అనంతరం కలెక్టర్ మారుతీ నగర్, చెన్నకేశవపురం లోని సచివాలయ కేంద్రమునకు వెళ్లి, అక్కడ సచివాలయం వ్యవస్థకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు జరుగుతున్న తీరును సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. సచివాలయాల్లో ఉన్న ఇంటి పట్టా పొందిన లబ్ధిదారులతో నేరుగా వారు మాట్లాడి ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ విషయంలో కలుగు ప్రయోజనాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. ఇంటి పట్టా లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం అయ్యేలా అధికారులు తగిన పర్యవేక్షణను చేయాలని తెలిపారు. సచివాలయ కేంద్రాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాల కార్యక్రమాన్ని ప్రజలందరికీ అందే విధంగా తమ విధులను నిర్వర్తించాలని, సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ఏవో. అబ్దుల్ నబీ, డీఎస్పీ శ్రీనివాసులు పాటు రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందిపై వైయస్సార్సీపి నాయకుడు దాడి. తీవ్ర పదజాలంతో దూషించిన సర్పంచ్ భర్త

కొత్తచెరువు మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం లోచర్ల సచివాలయ సిబ్బందిపై వైసీపీ నాయకుడు దాడి చేశాడు. కార్యాలయంలోకి లోకి వస్తే సర్పంచ్ అయిన తల్లి గంగ రత్న కి తనకు అధికారులు కనీస గౌరవం ఇవ్వలేదని నెపంతో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అనుచరుడు



వైయస్ఆర్సీపీ నాయకుడు ఏకంగా రెవిన్యూ సిబ్బందిపై చెప్పుతో దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. ఈ సంఘటన జిల్లా తీవ్ర సంచలనం రేపుతోంది. రెవిన్యూ అధికారుల గుండెల్లో తీవ్ర కలకలం రేపుతోంది. జగనన్న లేఔట్ లో హౌసింగ్ కాలనీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ పక్కన కొనసాగుతోంది. లబ్ధిదారుల నుంచి రెవిన్యూ సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సమాచారం తో రెవిన్యూ ఇన్స్పెక్టర్ దుర్గేష్ వీఆర్వో సచివాలయ సిబ్బందితో మాట్లాడడానికి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అనుచరుడు లోచర్ల సర్పంచ్ గంగ రత్న తీసుకుని కుమారుడు నారాయణస్వామి సచివాలయానికి వెళ్ళాడు. సర్పంచి వచ్చిన మీరు కనీస గౌరవం ఇవ్వరా అంటూ కోపద్రేక్తుడై చెప్పుతో దాడి చేయబోయాడు. ఫర్నిచర్ ధ్వంసం చేసి నానా బీభత్సం సృష్టించారు. చంపుతానని బెదిరించారు. దీంతో రెవిన్యూ సిబ్బంది గజగజ వనికిపోయారు. నీ అంత చూస్తానంటూ బెదిరించాడు. వైయస్సార్సీపి పార్టీ నాయకులు తీరుతో సిబ్బంది బెంబేలెత్తారు. అక్కడే ఉన్న సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి నారాయణస్వామి ని బయటికి పంపారు. అనంతరం నారాయణస్వామి మాట్లాడుతూ రెవిన్యూ కార్యాలయాలు అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారాయని ఆరోపించాడు. ప్లాట్ ఇవ్వాలన్న రిజిస్ట్రేషన్ చేయాలన్న, హౌసింగ్ కేటాయించాలన్న సిమెంట్ ఇవ్వాలన్నా డబ్బులు ఇవ్వనిదే ఏ పని జరగడంలేదని అధికారులపై దుమ్మెత్తి పోశారు. ఏది ఏమైనా భౌతిక దాడులకు దిగడం అందరినీ కలవర పాటకు గురిచేస్తోంది.

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం

### ఆశా డే కార్యక్రమంలో మండల వైద్యాధికారి వేణు కార్తికేయ




శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం నందు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి వేణు కార్తికేయ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలిద్దామని సిబ్బందికి సూచించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ఫిబ్రవరి 9వ తేదీన మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలల యందు నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం రోజున డి వార్మింగ్ చేయబడిన పిల్లలకు 16వ తేదీన ఇవ్వడం జరుగుతుందని, పిల్లలు మరియు కిషోర్ బాల బాలికల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని శారీరక మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారన్నారు. ఆల్బెండజోల్ మాత్రలను అంగన్వాడీ కేంద్రాలలో మరియు ప్రైవేట్ ప్రాథమిక యుపి ఉన్నత పాఠశాలలో వేయడం జరుగుతుందని ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక వైద్య సౌకర్యాలు కల్పిస్తుందని పిల్లలు కడుపులోని నులిపురుగులను నివారిస్తే పిల్లల ఆరోగ్యాన్ని కాపాడిన వారం అవుతామని అన్నారు. పిల్లలు రేపటి పౌరులుగా ఎదుగుతారని 1 నుంచి 2 సంవత్సరాల లోపు పిల్లలకు అర్ధమాత్ర రెండు నుంచి 19 సంవత్సరాల పిల్లలకు 400ఎంజి ఒక మాత్రను మధ్యాహ్నం భోజనం తర్వాత ఆల్బెండజోల్ మాత్రలు నమిలి మింగాలన్నారు. ప్రతి ఒక్కరూ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సోబాలత, పిహెచ్ఎన్ సరోజమ్మ, సూపర్వైజర్ లీలావతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధికి...
## టిడిపి చేసిన శిలాఫలకాలే సాక్ష్యం

### - బండారు ఆనంద్



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధికి టిడిపి చేసిన శిలాఫలకాలే సాక్ష్యం అని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం గుంతకల్లు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గ అభివృద్ధిలో వివిధ రాజకీయ పార్టీల పాత్ర అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ సభ అధ్యక్షత వహించగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారు ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు దొల్లాపురం ప్రభాకర్, బిజెపి నాయకులు గుర్రం సూర్యనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు దేవేంద్రప్ప, జనసేన నాయకులు బండి శేఖర్, సిపిఐ నాయకులు వీరభద్ర స్వామి మరియు ప్రసాద్ సిపిఎం నాయకులు చొక్కా సునీల్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు మహమ్మద్ గౌస్, జాతీయ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు అలం నవాజ్, మెప్మా రిటైర్డ్ ఉద్యోగి రామాంజనేయులు, భారత రాజ్యాంగ అవగాహన వేదిక అధ్యక్షురాలు జింకల సరస్వతి, వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ, స్టెప్ సంస్థ అధ్యక్షులు పాండురంగ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండార్ ఆనంద్ మాట్లాడుతూ గుత్తి నియోజకవర్గంలో నుండి నాలుగుసార్లు ఎమ్మెల్యేలుగా గుంతకల్లు నియోజకవర్గం నుండి ఒకసారి ఎమ్మెల్యేగా ఐదు సార్లు గెలిచి గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు ఎంతగానో కృషి చేసిందన్నారు. దానికి సాక్ష్యాలు పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో వెలిసిన శిలాఫలకాలే సాక్ష్యం అన్నారు. గుంతకల్లు అభివృద్ధిని ఆకాంక్షించేవారు పార్టీలకతీతంగా కేవలం అభివృద్ధి ధ్యేయంగా కృషి చేయాలి అన్నారు.

## అక్రమ రవాణా చేస్తున్న మూగజీవాలు మృతి

### 40 ఆవులు ఇద్దరు వ్యక్తులు మృతి



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి నియోజకవర్గం పరిధిలోని పెద్దవడుగూరు మండలం కాసేపల్లి టోల్ ప్లాజా వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దాదాపుగా 40 ఆవులు ఇద్దరు వ్యక్తులు మృతి మృత్యువాత పడ్డారు. ఈ ఘటన పై జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు స్పందించారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని ఆవులు తరలిస్తున్న కంటైనర్ బోల్తా పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. దేశవ్యాప్తంగా గోవధ నిషేధించాలంటూ పెద్ద ఎత్తున ఆందోళనలు ఉద్యమాలు జరుగుతూ ఉంటే ఒక కంటైనర్ లో 100కు పైగా ఆవులను తెలంగాణ రాష్ట్రం నుండి అతి కిరాతకంగా అనంతపురం జిల్లా మీదుగా అక్రమ రవాణా కొనసాగుతుందని ఇదే కంటైనర్ ప్రమాదానికి గురి కాకపోతే ఇక్కడ చనిపోయిన ఆవులన్నీ అత్యంత కిరాతకంగా హింసకు లోనై కబేరాలతో మృత్యువాత పడేవని ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగింది కాబట్టి గోమాతల అక్రమ రవాణా వ్యవహారం బయటపడిందని బయటపడకుండా గుట్టు చప్పుడు కాకుండా రాష్ట్ర సరిహద్దులు దాటిపోయే గోమాతలు అక్రమ రవాణాలు ఇంకెన్ని జరుగుతున్నాయో అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి టోల్గేట్ల వద్ద ఇలాంటి కంటైనర్లను విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టి గోమాతలు మరియు ఇతర అక్రమ రవాణాలను అరికట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ గోమాతలను ఎవరు రవాణా చేస్తున్నారు ఎక్కడినుండి ఎక్కడికి తరలిస్తున్నారు అని పూర్తి వివరాలు సేకరించి గోమాతల అక్రమ రవాణా మాఫియా లో ఎంతటి వారు ఉన్నా వదిలిపెట్టకుండా కఠినంగా శిక్షించేలా కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు రాధాకృష్ణ , బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ గంగాధర్ యాదవ్, ఓబిసి మోర్చా రాయలసీమ ఇన్చార్జి రామాంజనేయులు, పెద్దవడుగూరు మండల అధ్యక్షులు సుంకిరెడ్డి, ధనంజయ గౌడు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించండి

### టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడును కలిసి విన్నవించిన ఎండి నాగభూషణం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో టిడిపి తరపున తనకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు ను కే హెచ్ ఫౌండేషన్ చైర్మన్, టిడిపి బీసీ నాయకులు డా.ఎండి నాగభూషణం బుధవారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో కలిసి తన బయోడేటాను అందజేశారు. నాగభూషణ మాట్లాడుతూ బిసిలకి ప్రత్యేక రక్షణ చట్టం రావాలి, బీసీలకు ఆత్మ గౌరవం వుండాలి అంటే చంద్ర బాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకో వాల్సిన అవసరం ఉందన్నారు.ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ మార్చడం ఒక చంద్ర బాబు నాయుడు తో నే సాధ్యమన్నారు. అందుకే టిడిపిలో చేరానని, నాకుఉద్యోగం కంటే రాష్ట్ర భవిష్యత్తు ముఖ్యం అన్నారు. నాకి టికెట్ ఇచ్చినా ఇవ్వకా పోయిన టిడిపి పార్టీ కోసము ఒక సైనికుడు గా పని చేస్తానని నాగభూషణం తెలిపారు.

## మాజీ సీనియర్ విలేకరి రవిని పరామర్శించిన...

### వైసిపి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి



కనేకల్, మేజర్ న్యూస్ : కణేకల్ మండల పరిధిలోని కణేకల్ క్రాస్ కి చెందిన ముసలరెడ్డి . మాజీ విలేకరి రవి రెడ్డి వారం క్రితం బైక్ పై నుంచి ఆర్‌డిటి హాస్పిటల్ సమీపంలో కిందపడి గాయాలు పాలయ్యిన విషయం తెలుసుకున్న వెంటనే రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కనేకల్ క్రాస్ లో ఉన్న వారి ఇంటి ఇంటికి వచ్చి మాజీ విలేఖరి రవిని పరామర్శించారు. ఏమీ అధైర్య పడవద్దని త్వరలోనే మీరు కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎంద్రకాయల వంద్రప్ప, విలేకరి ప్రదీప్ రెడ్డి, కేశవ రెడ్డి, గోవిందరాజులు, ప్రతాప్ రెడ్డి, బసవరాజు, రామిరెడ్డి, స్టోర్ రవి, ఓబుల రాజు, భీమిరెడ్డి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ అరాచకపాలనలో

# పోలీసులకు రక్షణ లేదు

### కానిస్టేబుల్ గణేష్కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేగోనుగుంట్ల

### రూ.1లక్ష ఆర్థికసాయం అందించిన గోనుగుంట్ల



ధర్మవరం మేజర్ న్యూస్ : వైసీపీ అరాచక పాలనలో ప్రజలకే కాదు పోలీసులకు కూడా రక్షణ లేకుండా పోతోందని మాజీ ఎమ్మెల్యేగోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. ఎర్రచందనం స్మగ్లర్ల చేతిలో మృతి చెందిన కానిస్టేబుల్ బిల్లేగణేశ్ కు మాజీఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి దైర్యం చెప్పారు. గణేష్ బార్య అనూషకు రూ.1లక్ష ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్బంగా గోనుగుంట్ల మాట్లాడుతూ. లిక్కర్, సాండ్, గ్రావెల్ తదితర వాటిని మాఫియాగా తయారై విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతూ కోట్లలో సొమ్ముచేసుకుం టున్నారన్నారు. ఈ మాపియాకు సీఎం, రాయలసీమ మంత్రి ఆధ్వర్యంలో యదేచ్ఛగా దోపిడి చేసుకుంటున్నారన్నారు. ఇందులో భాగంగా ఎర్రచందనం స్మగ్లర్లను అడ్డుకునేం దుకు వెళ్లిన కానిస్టేబుల్ గణేష్ ను కారుతో గుద్ది చంపారన్నారు. చంద్రబాబు హయాంలో ప్రజలకు పూర్తిగా రక్షణ ఉండేదని, ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలతోపాటు పోలీసులకు రక్షణ లేకుండాపోయిందని ప్రభుత్వంపై మండిపడ్డారు. గణేశ్ కుటుంబంలో భార్యకు ఉద్యోగం ఇస్తూ పిల్లల చదువులను ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా 10 సెంట్లు భూమి కూడా స్థలంతో పాటు రూ.1కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డిష్ రాజు, అరవిందరెడ్డి, చిలకం సూర్యనారా యణరెడ్డి, బోడగలగిరిధర్, దుస్సాక్రిష్ణా, సరితాల దస్తగిరి, నారాయణస్వామి యాదవ్, నబీరసూల్, తుంపర్థి పరమేశ్, కొండాశీన తదితరులు పాల్గొన్నారు.



# సు.. రైస్..! పిడిఎస్

మొదటి పేజీ తరువాయి

అనంత రూరల్ పరిధిలోని పంగల్ రోడ్డు పెట్రోల్ బంక్ ఎదురుగా ఓ పాతబడిన రైస్ మిల్లులో ఈ వ్యాపారం యదేచ్ఛగా సాగుతోంది. ఎక్కడెక్కడో ప్రభుత్వ చౌక బియ్యం ఇక్కడికి చేరుకుని సన్నబడి పెద్ద పెద్ద టిప్పర్లలో ఇతర రాష్ట్రాలకు తరలుతూ ఉండడం ఇక్కడ నిత్యకృత్యంగా మారిపోయింది ఇప్పటికైనా జిల్లాస్థాయి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అయిన ఐఏఎస్‌లు ఈ వ్యవహారంపై దృష్టి పెట్టి ఈ అక్రమార్కునికి చెక్ పెట్టాలని అనంత ప్రజానీకం పలువురు కోరుకుంటున్నారు.

### వైసీపీ నుంచి మా పార్టీలోకి రావాల్సి ఉంటే

# లక్షణంగా రావచ్చు

### టిడిపిలోకి అందరికీ ఆహ్వానం...

### యువతే ఆయుధం : జేసీ ప్రభాకర్ రెడ్డి

### భారీగా సక్సెస్ అయిన బస్సు యాత్ర



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలో బుధవారం భారీగా టిడిపి నాయకులు జెసి ప్రభాకర్ రెడ్డి తలపెట్టిన బస్సు యాత్ర కార్యక్రమానికి భారీ ఎత్తున పాల్గొన్నారు జెసి ప్రభాకర్ రెడ్డికి నీరాజనం పలికారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేస్తూ బస్సు యాత్ర కొనసాగించారు. అనంతరం స్థానిక ఓంశాంతి నుంచి చౌడేశ్వరి కళ్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలోకి వస్తే వద్దనే ప్రసక్తి లేదని అందరూ రావచ్చని ఆయన తెలిపారు. వారికి ఇచ్చే క్యాడర్ వారికి ఇస్తామని మా పార్టీలో ఇప్పుడు యువత చూస్తుంటే టిడిపి గెలుపు ఖాయమని వారే నా ఆయుధమని ఆయన అన్నారు. అంతేకాక ఇంత మంది మహిళలు రావడానికి కారణం వైసిపి నాయకులు వారి భర్తలను కేసులు పెట్టి వారిని భయభ్రాంతులను గురి చేస్తుంటే మహిళలు మా మహిళలు మా వెంట ఉండి ఈరోజు ఈ బస్సు యాత్రకు విజయవంతం తోడ్పడ్డారని ఆయన అన్నారు. అనంతరం విలేకరులు 30 సంవత్సరాలుగా జేసీ దివాకర్ రెడ్డి కాలేజీ మీ పేరు పెట్టుకున్నారు కదా యాడికి మండలానికి ఒక గవర్నమెంట్ కాలేజ్ ఎందుకు తేవలేకపోయారని పోయారని వారు అడిగారు. అందుకు చేసి సమాధానం ఇస్తూ జూనియర్ కళాశాల మాదే ఇప్పుడు ఎవరికి నష్టం వస్తుంది అందరూ చదువుకుంటున్నారు కదా అంటూ మాట దాటవేశారు. ఈ కార్యక్రమంలో నెంబర్ వన్ కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డి, రుద్రమ నాయుడు, వడ్డెర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొట్టు శేఖరు, జిల్లా అధ్యక్షుడు మధురాజు, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇంచార్జ్ చందు, ఫామిలీ గోపి, నీలకంఠ, విక్రమ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 1000 కేజీల చికెన్ 600 కేజీల చేపలతో ప్రజలకు విందును ఏర్పాటు చేశారుజ అయితే విందు అనంతరం టిడిపి కార్యకర్తలు మరో గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు ఘర్షణపడి వాదోపవాదాలు చేసుకోవడంతో ఎక్కడ గొడవ ముదురుతుందోనని అక్కడున్న నాయకులు ఇరు వర్గాల సమస్యను సర్దుమణిపించి అక్కడి నుంచి ఇద్దర్ని పంపించేశారు.

## 10 న "అనంత"కు

# సుప్రీంకోర్టు జడ్జిల రాక

### - ప్రోటోకాల్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

### - ఎలాంటి లోటుపాట్లు జరగరాదు

### - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:

ఈనెల 10వ తేదీన జిల్లాకు సుప్రీంకోర్టు జడ్జిలు రానున్నారని, ఇందుకోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రోటోకాల్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 10వ తేదీన అనంతపురం జేఎన్టీయూ లోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో నిర్వహించే వర్క్ షాప్ ఫర్ యంగ్ అడ్వకేట్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సుప్రీంకోర్టు జడ్జిలు, హైకోర్టు జడ్జిలు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన శనివారం జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే వర్క్ షాప్ ఫర్ యంగ్ అడ్వకేట్స్ కార్యక్రమంలో సుప్రీంకోర్ట్ ఆఫ్ ఇండియా జడ్జి గౌరవ జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారన్నారు. అలాగే గౌరవ అతిథులుగా న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జడ్జి గౌరవ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జడ్జి గౌరవ జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, సుప్రీంకోర్టు చైర్మన్ %ు% సీనియర్ అడ్వకేట్ మనన్ కుమార్ మిశ్రా హాజరుకానున్నరన్నారు. అలాగే ఆరు మంది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జీలు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా హాజరవుతారన్నారు. సుప్రీంకోర్టు జడ్జీలు, హైకోర్టు జడ్జిలు జిల్లాకు రానున్న నేపథ్యంలో ప్రోటోకాల్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జడ్జిలు ఏ సమయానికి వస్తున్నారు, వారికి భోజనం, వసతి ఏర్పాట్లు, ఎప్పుడు వెళు న్నారు, ఏ రూట్ లో వెళ్తున్నారు, గాడ్ ఆఫ్ ఆనర్ ఏర్పాట్లు, తదితర అన్ని రకాల ఏర్పాట్లను జాగ్రత్తగా చేపట్టాలన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎస్కార్ట్, పార్కింగ్, ప్రోటోకాల్ డ్యూటీ పకడ్బందీగా చేయాలన్నారు. కాన్వాయ్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. కాన్వాయ్ లో అంబులెన్స్, స్పెషలిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. వెన్యూ కేంద్రం వద్ద ఫైర్ ఇంజన్ అందుబాటులో ఉంచాలన్నారు. జడ్జిలకు భోజనం నాణ్యతగా ఏర్పాటు చేయించాలన్నారు. జడ్జీలు వచ్చి వెళ్లే రూట్లో విరివిగా శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అవసరమైనచోట్ల రోడ్ల మరమ్మత్తులు చేయాలన్నారు. జేఎన్టీయూలో కార్యక్రమం పూర్తయ్యే వరకు నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, మున్సిపల్ కమిషనర్ మేఘ స్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ మరియు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఏ.రామిరెడ్డి, అడ్వకేట్లు హరినాథ్ రెడ్డి, నరసింహులు, అనంతపురం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో రాణి సుస్మిత, డిప్యూటీ కలెక్టర్లు వరప్రసాద్, వెంకటనారాయణమ్మ, డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, డ్వామా పీడి వేణుగోపాల్ రెడ్డి, డిపిఓ ప్రభాకర్ రావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, ఐ%ు%పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, డిటిసి వీర్రాజు, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, డీఎస్పీ ప్రసాద్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్టును ఘనంగా ఆహ్వానించిన నాగలాపురం ప్రజలు



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : రాయదుర్గం వైసీపీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవింద్ రెడ్డి నాగలాపురం గ్రామం నందు జరుగుతున్న దేవమ్మ జాతరలో బుధవారం పాల్గొన్నారు. మెట్టు గోవింద రెడ్డికి నాగలాపురం వైసిపి నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవి జాతర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నూరు స్వామి, జాజుర్కల్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జెడ్ పి టి సి రెహమతుల్లా, సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, హీరేహాల్ శివారెడ్డి, నాగలాపురం వైఎస్ఆర్సిపి నాయకుడు అంజిరెడ్డి, మురిడి ఆంజనేయ స్వామి మాజీ ధర్మకర్త పద్మనాభ రెడ్డి, నాగ, గొల్ల సురేష్, నల్లబండ్ల వన్నూరప్ప, మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టండి : కలెక్టర్



మడకశిర మేజర్ న్యూస్ : రానున్న రోజుల్లో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సూచించారు. ఇందులో భాగంగానే బుధవారం కలెక్టర్ అరుణ్ బాబు మడకశిర ప్రాంతాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఎన్నికలకు సంబంధించి ఈవిఎంలను భద్ర పరుచేందుకు అధికారులు ఎంపిక చేసిన ప్రదేశాలైన మడకశిర ప్రభుత్వ జూనియర్, పీజీ కళాశాలల ఆవరణంలోని భవనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సెంటర్, ఇవిఎంలను భద్రపరిచేందుకు ఎంపిక చేసిన స్ట్రాంగ్ రూములను సందర్శించారు. ఆయా కేంద్రాల్లోని భవనాలు, వసతులు, త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను నేరుగా పరిశీలించడం తోపాటు, రహదారి సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, మడకశిర నియోజకవర్గ ప్రత్యేక అధికారి గౌరీ శంకర్రావు, డిప్యూటీ తాసిల్దార్ బాల ఆంజనేయులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 8న కలెక్టరేట్ ఎదుట ధర్నాకు తరలిరండి

రాయదుర్గం టౌన్ న్యూస్: రైతుల సమస్యలపై ఈనెల 8న జిల్లా కలెక్టరేట్ వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న మా ధర్నాకు రైతులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఎం. తిప్పేస్వామి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పంటలు నష్టపోయి రైతన్నలు. అదువృష్టి అనావృష్టి అనే విధంగా ప్రతి సంవత్సరం రైతు నష్టపోతూనే ఉన్నాడన్నారు. ప్రస్తుతం రైతన్నలు దిక్కుతోచని స్థితిలో కరువుతో అల్లాడిపోతున్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతన్నను ప్రభుత్వం ఆదుకుంటామని చెప్పి సంక్రాంతి పండుగకు పంట నష్టపరిహారం ఇస్తారని తెలిపిందన్నారు. కానీ సంక్రాంతి కూడా వెళ్లిపోయి శివరాత్రి వచ్చే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ మాత్రం ఇంతవరకు పంట నష్టపరిహారం అందించలేదన్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట నష్ట పరిహారం అందించాలన్నారు. రెండు లక్షల అప్పు ఉన్న రైతన్నలకు అందరికీ కూడా రుణమాఫీ చేయాలి అంతేకాకుండా కొత్త రుణాలు మంజూరు చేయాలి. కరువు పరిస్థితులు నుండి రైతన్న ఘట్టెక్కించాలి వలసలు నివారించాలి. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం భరోసా కల్పించాలి పంట నష్టపరిహారం అందించాలనీ డిమాండ్ చేశారు. 8న ధర్నాకుఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య హాజరవుతున్నారనీ నియోజకవర్గంలోని రైతన్నలు రైతు సంఘం నాయకులు అందరూ తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజి గురుస్వామి, రైతు సంఘం తాలూకా అధ్యక్షులు నరసింహులు, రహీం, సాబ్జ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన హరేసముద్రం క్రీడాకారులు..



మడకశిర మేజర్ న్యూస్ : గ్రామీణ క్రీడల్లో రాణించి మండల స్థాయిలో పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యి హరే సముద్రం గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రశంసలు అందుకుంటున్నారు. ఆడుదాం ఆంధ్ర షెటల్ , క్రికెట్ క్రీడా పోటిలో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో హరేసముద్రం ఉన్నత పాఠశాల గ్రామీణ విద్యార్థులు విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన నేపథ్యంలో ఉపాధ్యాయులు అధికారులు క్రీడాకారులను పీఈటీలు అభినందిస్తు హర్షం వ్యక్తం చేశారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మానవతి వెంకటయ్య

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా శింగనమల నియోజకవర్గం ఎల్లుట్ల గ్రామానికి చెందిన మానవతి వెంకటయ్యను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా మానవతి వెంకటయ్య మాట్లాడుతూ తాను గతంలో బిజెపి మండల అధ్యక్షులుగా పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశానన్నారు. నా సేవలను గుర్తించి జిల్లా కార్యవర్గ సభ్యులు గా యమించడానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాస్ కి, జిల్లా ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ ఇన్చార్జ్ సింగంశెట్టి విశ్వనాథ్ , జిఎంఎస్ లలిత్ కుమార్ పార్లమెంట్ కన్వీనర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కమల వికాసం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



# ప్రజలకు ఏమాత్రం లబ్ధి చేకూర్చని రాష్ట్ర బడ్జెట్

**– జనసేన జిల్లా అధ్యక్షులు ఇంచార్జ్ టీసీ వరుణ్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎన్నికలలో స్వప్రయోజనాలు చేకూరే విధంగా వైసిపి ప్రభుత్వం బడ్జెట్ రూపొందించింది తప్ప ప్రజలకు ఎలాంటి లబ్ధి ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం చేకూర్చలేదని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టి సి వరుణ్ అన్నారు. బుధవారం అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. అనంత జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, ప్రధానంగా హెచ్ ఎల్ సి ఆధునీకరణ విస్మరించిందన్నారు. వివాదాస్పదమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పట్ల మంత్రి గొప్పలు చెప్పుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. జనసేన టిడిపి ప్రభుత్వం స్థాపన ద్వారానే ప్రజా మోదమైన బడ్జెట్ సాధ్యమవుతుందని వరుణ్ పేర్కొన్నారు.

# టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు..



రాయదుర్గం టౌన్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నియంత పాలనతో విసిగిపోయిన అనేకమంది వైసీపీ నాయకులు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన పట్టణంలోని 9వ వార్డులో పద్మశాలి వర్గానికి చెందిన ముఖ్యులను కలిశారు. ఆ వార్డులో రాయదుర్గం పట్టణ వైసీపీ అధ్యక్షుడు శివప్ప సోదరుడు అరవా శ్రీనివాసులుతో పాటు 40 కుటుంబాల వారికి పార్టీ కండువా వేసి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, 9వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఈసారి అత్యధిక మెజారిటీ సాధిస్తుందన్నారు. ఒక్కఛాన్స్ పేరుతో గద్దెనెక్కిన జగన్ నిత్యావసర సరుకుల ధరలను అమాంతం పెంచి, పేదల బతుకుల్ని ఛిద్రం చేస్తున్నాడని విమర్శించారు. వేసవి రాకముందే పట్టణంలో కరెంటు కోతలు ఎక్కువయ్యాయన్నారు. వేళాపాల లేని విద్యుత్ కోతలతో గార్మెంట్స్ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చేనేతలకు అందాల్సిన వైఎస్సార్ నేతన్న పథకంలో ప్రభుత్వం భారీగా కోతలు విధిస్తోందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదని పలువురు కాలవ దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రం బాగుపడాలంటే, అభివృద్ధిలో ముందుండాలంటే మరలా చంద్రబాబు చల్లని పాలన రావాలని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గంలో ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ తాను గెలిచాక పూర్తి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ళ పురుషోత్తం, మండల కన్వీనర్ యు. హనుమంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇనాయత్, కేపి దొడ్డి నాగరాజు, బేకరి తిప్పేస్వామి, వై.వెంకటేశులు, ఏటూరి కుమార్, అన్నే బసవరాజు, ఖలందార్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో అన్న క్యాంటీన్ ప్రారంభం



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పేదవారి ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్‌ను తిరిగి పునః ప్రారంభిస్తున్నట్లు టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సత్యమ్మ దేవాలయం వద్ద అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చడానికి టిడిపి ప్రభుత్వం ఆనాడు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిందన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాని కడుపు కొట్టి అన్న క్యాంటీన్లు రద్దు చేశారన్నారు. కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనాన్ని అందించాలన్న ఆశయంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఆనాడు ఎన్టీఆర్ పేదల కోసం కూడు, గూడు, నీడ అనే నినాదంతో పేదవారి సంక్షేమం కోసం పాటుపడ్డారన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు పేదవారి కోసం అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి కడుపు నింపే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. అలాంటి మంచి కార్యక్రమాన్ని వైసిపి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. తన సొంత డబ్బులతో ఈ అన్నా క్యాంటీన్లు ప్రారంభించామని ఆయన తెలిపారు. మరో రెండు నెలలలో తిరిగి టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని అప్పుడు అన్నా క్యాంటీన్లు అధికారికంగానే ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కోట్లో వెంకటేష్, జనసేన నాయకుడు డాక్టర్ తిరుపతేంద్ర, ఆరవ వార్డు ఇంచార్జ్ బేకరీ నాయుడు, ఐ టి డి పి నియోజకవర్గం ఇంచార్జ్ జయప్రకాష్, నాయకులు బుగ్గపల్లి కృష్ణమూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదు తనిఖీ

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలం లోని చారుపల్లి గ్రామాలలో జరుగుతున్న ఈ పంట నమోదును బుధ వారం వ్యవసాయ అధికారి వై వి సుబ్బారావు ఆకస్మికం గా తనిఖీ చేశారు. వారు రైతులతో మా ట్లాడుతూ రబీ పంట కాలంలో పండి స్తున్న పంటలను ఖచ్చితంగా ఈ పంట నమోదు చేసుకోవాలని, ఈ నెల 15 వరకు గడువు ఉందని రైతు సోదరు లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు. రైతు లు పండిస్తున్న పంటల ను ఈపంట నమోదు ను మరియు ఈ కేవైసీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయధికారి సుమతి, రైతు భరోసా సహాయకులు వినోద్, శిరీష, రైతులు పాల్గొన్నారు.



# ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయండి

**– ఆర్డీవో వంశీకృష్ణ**



అమడగూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసింది. అయితే ఇంటి పట్టా లను ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేయించి అక్కా, చెల్లెమ్మల పేరుతో రిజిస్ట్రేషన్ కు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కదిరి ఆర్డీవో వంశీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఆర్డీవో వంశీకృష్ణ మండల పరిధిలోని మలకవారిపల్లి ఎగువ తండ లో పర్యటిం చారు. తండలో గత ఏడాది మురళి నాయ క్ అప్పుల బాధ తట్టు కోలేక ఆత్మహత్య చేసుకోవడంతో మృతు ని కుటుంబాన్ని ఆర్డిఓ పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే మండల పరిధిలోని కొట్టు వారిపల్లి గ్రామంలో రైతు రఘు నాథ్ రెడ్డి సాగుచేసిన వేరుశనగ పంటను పరిశీలించారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో రెవె న్యూ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఆర్.డి ఓ వంశీ కృష్ణ మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి రిజిస్ట్రేషన్లు ప్రభు త్వమే కల్పించి సొంత ఇంటి కల నెరవేర్చేం దుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభిం చిందని, ఈ కార్యక్రమా న్ని ప్రతి ఒక్కరూ పట్టు దలతో సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటరెడ్డి, అర్ ఐ ఈశ్వరయ్య, రెవిన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

# ధర్మవరంలో టిడిపి జెండా ఎగురవేస్తాం

**-మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం**
**-రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి**
**-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్.** వచ్చే ఎన్నికల్లో ధర్మవరంలో కచ్చితంగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ధీమా వ్యక్తం చేశారు. బాబు షూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన ధర్మవరం మండలం, వెంకటతిమ్మాపురం పంచాయతీలోని వెంకట తిమ్మాపురం, మాలగుండ్లపల్లి మరియు దర్శనమల పంచాయతీలోని నడిమిగడ్డపల్లి, బలిజమడి తాండాలో పర్యటించారు. గ్రామాలకి వచ్చిన శ్రీరామ్ కు పార్టీ కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకటతిమ్మాపురం గ్రామానికి చెందిన గోవిందు, నారాయణస్వామి ఇతర పది కుటుంబాల వారు తెలుగుదేశంపార్టీలోకి చేరారు. శ్రీరామ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్న నమ్మకంతో పార్టీలోకి వచ్చినట్లు వారు తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్తూ ఆయన ఇటీవల టిడిపి ప్రకటించిన మినీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ అందులో పథకాలను వివరించారు. ఏ ఇంట ఎంత మంది లబ్ధిదారులు ఉంటారు.. వారికి ఎంత మేర లబ్ధి జరుగుతుందన్నది వారికి తెలియజేశారు. అలాగే గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రోడ్లు, తాగునీటి సమస్య మీద గ్రామస్థులు శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఏ మాత్రం చొరవ చూపడం లేదన్నారు. ఎక్కడ సమస్యలు ఉండవో.. అక్కడ ఎమ్మెల్యే పర్యటిస్తుంటారని ఎద్దేవా చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా గ్రామీణ ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యం ఉంటుందని స్థానిక ప్రజాప్రతినిధులకే అన్ని హక్కులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే భవిష్యత్తు ఉంటుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కావాలంటే తెలుగుదేశం పార్టీ రావాలని శ్రీరామ్ అన్నారు. ప్రజల్లో కూడా అభిప్రాయం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గోనుగుంట్ల విజయ్ కుమార్, రాంపురం శీన,చిగిచేర్ల రాఘవరెడ్డి, విజయ్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# బిసి రక్షణ చట్టాన్ని అమలు చేస్తాం

**-తేదేపాలోనే బిసిలకు పెద్ద పీట**
**-ఓట్లు బిసివి అధికారం సొంత సామాజిక వర్గానికి...**
**జగన్ నిర్వాకమని విమర్శ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం అధికారంలోకి రాగానే బిసి రక్షణ చట్టాన్ని అమలు చేస్తామని సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బికె పార్థసారథి అన్నారు. స్థానిక ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్లో జయహో బిసి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన విచ్చేయగా తొలుత నందమూరి తారకరామరావు, అంబేద్కర్, జ్యోతిపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం ఆది నుండి బిసిలకు రక్షణ కవచంగా ఉండటమే కాకుండా వారి అభివృద్ధికి పెద్ద పీట వేసిందన్నారు. బిసిల అభివృద్ధి కోసం దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా బిసి సబ్ ప్లాన్ను అమలు చేసి వారి ఉన్నతాభివృద్ధికి పాటుపడింది తెలుగుదేశం అని, అలాగే ఆధరణ పతకాన్ని ప్రవేశపెట్టి బడుగుల బాగు కోసం ఆహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు. బిసిలను తెలుగుదేశం అనే మహా వృక్షంలో శాఖలు శాఖలుగా బిసిలు ఎదిగారని ఆ చల్లని నీడలోనే బిసిలు నేటికి ఉన్నారని వారు అభివృద్ధికి, ఉన్నతికి పాటు పడ్డ ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని మడకశిర ఇంచార్జ్ గుడుమాల తిప్పేస్వామి అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ అని మనందరం ఐక్యతగా అభివృద్ధి కోసం తెలుగుదేశాన్ని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహరావు, రాష్ట్ర కురుబ సాధికార కన్వీనర్ గంగులకుంట రమణ, వడ్డేర కన్వీనర్ వెంకట్, వక్కలింగ కన్వీనర్ పాండురంగప్ప, హిందూపుం పార్లమెంట్ కన్వీనర్ దేవనరిసంహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, యాదవ సాధికార జిల్లా అధ్యక్షులు కేశవయ్య, చిన్న వెంకటరాముడు, హిమశంకర్, ఈశ్వర్, ఉమర్ ఖాన్, బెల్లాల చెరువు చంద్ర, గిరిధర్ గౌడ్, నిలకంఠారెడ్డి, నరసారాం, ప్రభాకర్, గంగిరెడ్డి, గన్నారెడ్డి, పాలసముద్రం మనోహర్, వేణుగోపాల్, జయరాం, మాజీ జడ్పిటిసి గోపాల్రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్రెడ్డి, బొబ్బిలి రామ్మోహన్, లక్ష్మిపతి, చిన్న వెంకటరాముడు, జనసేన పార్టీ నాయకులు సంతోష్, వెంకట్, మాజీ సర్పంచ్ సుధాకర్రెడ్డి, అజమతుల్లా, హరీశ్రెడ్డి, మండల ఉపాధ్యాక్షులు నరసింహమూర్తి తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా సర్పంచులందరికీ అభినందనలు

**-గోనుగుంట్ల భూషణ్ ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు**



**తాడిమర్రి మేజర్ న్యూస్:** పంచాయతీరాజ్ ఛాంబర్ వ్యవస్థాపకుడు జాతీయ అధ్యక్షుడు ఎలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ గారి ఆదేశాల మేరకు పంచాయితీ నిధులు 8629 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దొంగలించడంపై నిన్న జరిగిన అసెంబ్లీ ముట్టడికి వచ్చిన సర్పంచులు మరియు పంచాయతీరాజ్ చాంబర్ సభ్యులందరికీ పేరుపేరునా అభినందనలు కృతజ్ఞతలు తెలిపిన ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ ఒక ప్రకటనలో తెలిపారు ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతవరకు అసెంబ్లీ గేటు వద్దకు వెళ్లి నిరసన తెలియజేసిన మొట్టమొదట సంఘం మా సర్పంచుల సంఘం అని జగన్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన పోలీసులతో రెండు రోజులు ముందే హౌస్ అరెస్టు చేయించిన మా సర్పంచ్లు ఉద్యమ స్ఫూర్తి ముందు అవి నిలవలేవని ముందు ముందు జగన్ ప్రభుత్వానికి మా సర్పంచుల తడాఖా ఏమిటో చూపిస్తామని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల వారు సర్పంచులు వచ్చి విజయవంతం చేసిన ఉమ్మడి జిల్లా సర్పంచులు మరియు పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు అందరికీ పేరుపేరునాఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు భూషణ్ అభినందనలు తెలిపారు.

# రొద్దం గ్రంథాలయం తనిఖీ

**–జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ**



**రొద్దం, మేజర్ న్యూస్ :** జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ రొద్దం శాఖ గ్రంథాలయంను బుధవారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథా లయంలో పలు రికార్డు లను పరిశీలించారు. రికా ర్డులు పరిశీలించి సంతృ ప్తి వ్యక్తం చేశారు. పాఠ కులకు పుస్తకాలు అందు బాటులో ఉన్నాయని తెలియజేస్తు, గ్రంథాలయంకు రావాల్సిన బకాయిలను కృషి చేయవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి హెచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లర్ల అణిచివేతపై నిర్లక్ష్యం

**-మృతుడు కానిస్టేబుల్ గణేశ్ కుటుంబాన్ని ప్రభుత్వమేఆదుకోవాలి**
**-బీకేపార్థసారధితోకలిసి గణేశ్కు నివాళులర్పించిన పరిటాలశ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్** ఎర్రచందనం స్మగ్లర్ల అణిచివేతపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అందుకే ఒక కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయాడని నియోజవకర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ విమర్శించారు. తిరుపతి సమీపంలో మంగళవారం ఉదయం ఎర్రచందనం స్మగ్లర్లు వాహనంతో ఢీకొట్టిన సంఘటన మృతిచెందిన గణేశ్ బౌతికాయానికి పరిటాలశ్రీరామ్, టీడీపీజిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథిలు నివాళులర్పించారు. అనంతరం కుటుం బసభ్యులను ఓదార్చారు. పరిటాలశ్రీరామ్ మాట్లాడు తూ... ఎర్రచందన స్మగ్లర్లను నియంత్రిం చడంలో గణేశ్ ఎంతో సాహసోపేతంగా వ్యవహరించారని కొనియాడారు. ప్రభుత్వం ఎర్రచందనం స్మగ్లర్లను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గణేష్ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**- జిల్లా డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ కృష్ణారెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని చిగిచెర్ల గ్రామములో జరిగే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కృష్ణారెడ్డి తో పాటు డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సాల్మన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని వాళ్ళు వివరాలపై వారు ఆరా తీశారు. ఎఫ్డిసి ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గూర్చి వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. వాటి యొక్క ప్రగతి వివరాలను కూడా తెలుసుకున్నారు. తదుపరి ఈ నెల తొమ్మిదవ తేదీన జరిగే జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడి సెంటర్లకు, పాఠశాలలకు, కాలేజీలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం తగదని వారు సూచించారు. ప్రజల నుండి ఫిర్యాదులు అందితే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్. దిలీప్ కుమార్, ఎంఎల్హెచ్పి జ్యోతి, జయ దుర్గ, ఏఎన్ఎం లక్ష్మీదేవి, ఎఫ్డిసి – డిఈఓ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డిఎస్పీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుకొండ డిఎస్పీ బాజి జాన్ సైదా గోరంట్ల మండల పరిధిలోని కొండాపురం, పులేరు, బూదిలి, బూడిదగడ్డపల్లి, గుమ్మయ్యగారి పల్లి, గోరంట్ల బాయ్స్, గర్ల్స్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పీ గోరంట్ల ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు మరియు సిబ్బందికి ఎన్నికల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలపడం జరిగింది.

# కానిస్టేబుల్ మృతికి నివాళులు

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి సోదరుడు వెంకట కృష్ణారెడ్డి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఇటీవల తిరుపతి పరిధిలో స్మగ్లర్ల దాడిలో బెటాలియన్ కానిస్టేబుల్ గణేష్ మృతి చెందారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వారి తమ్ముడు వెంకటకృష్ణారెడ్డి గణేష్ కుటుంబం వద్దకు చేరుకొని, వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం మృతదేహం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గణేష్ మృతి చెందడం చాలా బాధాకరమని, ఇటు వంటివి ముందు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం ద్వారా తగిన ఆర్థిక సహాయం అందించేలా ఎమ్మెల్యేకు సమాచారాన్ని అందించి వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడీసీసీ బ్యాంకులకు ఈ స్టాంపు అప్పగింత

**- ఆల్ ఇండియా లాయర్ యూనియన్**
**జిల్లా ఉపాధ్యక్షుడు న్యాయవాది ఇడపబత్తిని ప్రసాద్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది విడప బత్తిని ప్రసాద్ పోరాటాల ఫలితంగా నాడు ఈ స్టాంపును ఏడీసీసీ బ్యాంకులకు అప్పగించడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ స్టాంప్ వండర్స్ ఈ స్టాంపులను అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న సమస్యను ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్కు, ఆర్డిఓకు, సబ్ రిజిస్టర్ కు గతంలో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఆ ఫిర్యాదుకు స్పందించిన అధికారులు ఈ స్టాంపును ధర్మవరం పట్టణంలో ఎడిసిసి బ్యాంకులో కు అప్పగించడం జరిగిందని తెలిపారు. తదుపరి ఏడీసీసీ బ్యాంకులో అది అధిక ధరల లేకుండా స్టాంపు ధర మాత్రమే విక్రయించాలన్న ఉత్తర్వులు కూడా బ్యాంకు వారికి అందించడం జరిగిందని తెలిపారు. ఈ పరిష్కారం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## రైతుల ఖాతాల్లో త్వరలో డబ్బులు జమ

రొళ్ల,మేజర్ న్యూస్ : ఏఎఫ్ ఎకాలజీ సంస్థ కర్బన బంధనము ప్రాజెక్టు క్రింద రైతుల ఖాతాల్లో త్వరలో డబ్బులు జమ అవుతున్నట్లు ఎకాలాజి ప్రాజెక్టు సంస్థ రమేష్ ఒక ప్రకటన ద్వారా బుధవారం తెలిపారు. ఈ ప్రాజెక్టు క్రింద రైతులకు కర్బన మదనం చేసినదానికి ఒక కర్బన యూనిట్ కు వచ్చే డబ్బులో 80% డబ్బు రైతుల అక్కౌంట్లో జమ చేయడము జరుగును . ఇప్పుడు ఇతర సంస్థలు మీ గ్రామాలకు వచ్చి ఏఎఫ్ ఎకాలజీ సంస్థ చేర్పించిన రైతులను వేరే కార్బన్ బంధనము ప్రాజెక్టులో చేర్పించడానికి ప్రయత్నము చేస్తున్నారు. ఒకవేళ రెండు ప్రాజెక్టులో ఎవరైనా చేరితే రెండు ప్రాజెక్టులో వారి నమోదును నిలిపి వేస్తారు.కావున మీరు ఇతర సంస్థలు రైతులను చేర్పించడానికి ప్రయత్నము చేసిన వెంటనే మేము ఏఎఫ్ ఎకాలజీ సంస్థ చేయు కర్బన బంధనము ప్రాజెక్టులో చేరాము కావున మీ ప్రాజెక్టులో చేరవలసిన అవసరము లేదు అని తెలియచేయవలెనని సంస్థ తరుపున కోరూతున్నారు.

## ఉచిత వివాహాలకు ఎస్ఐకి ఆహ్వానం



ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి అతి సమీపంలో ఎం.కొత్త పల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి దేవస్థానం ఆవరణలో శ్రీలక్ష్మినరసింహస్వామి సన్నిధిలో ఈనెల 14న కదిరి జోగి శ్రీదేవి ఫౌండే షన్ చైర్మన్ కోడూరు శ్రీకాంత్, ఆల య నిర్మాణ సంకల్ప కులు పచ్చార్ల ఆంజ నేయులు నాయుడు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే 11 జంట ల వధూవరులకు సామూహిక వివాహ శుభకార్యక్ర మంలో పాల్గొనాలని బుధ వారం పోలీసుస్టేషన్ లో ఎస్ఐ వంశీకృష్ణను చైర్మన్ కోడూ రు శ్రీకాంత్, ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు మర్యాద పూర్వకంగా కలసి ఆహ్వానపత్రిక అంద జేశారు. . ఈకార్యక్ర మంలో పురోహిత పూజారి పంచరత్న, సురేష్ శర్మ, ఫౌండేషన్ సభ్యులు రాధాకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

## జైన్ స్కూల్‌లో రోడ్డు భద్రత మహోత్సవాలు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని జైన్ సీబీఎస్ఈ పాఠశాల లో బుధవారం జైన్ స్కూల్ నందు రోడ్డు భద్రత మాచోత్సవాలు పై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ముఖ్య అతిథిగా కదిరి ఎంవి ఐ వర ప్రసాద్ పాల్గొ న్నారు.జనవరి 21 నుండి ఫిబ్రవరి 19 వరకు జరుగుతున్న రోడ్డు భద్రత వారోత్స వాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి రోడ్డు భద్రత జాగ్రత్తలు ఎలా తీసుకోవాలి విద్యార్థులకు డ్రైవర్లకు తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే కొన్ని మెలకువలు పాటిం చాలని విద్యార్థులకు అవగాహన కల్పిం చడం జరిగింది. కార్య క్రమం అనంతరం వారిని శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు, విద్యార్థులు, డ్రైవర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ముఖ్య కార్య నిర్వహకులు సాగర్ సి.సి.ఓ ప్రిన్సిపాల్ జయగుప్త,ఆఫీస్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## మాజీమంత్రి పల్లె గెలవాలంటూ ప్రత్యేక పూజలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పుట్టప ర్తిలో పల్లె రఘునాథ్ రెడ్డి వచ్చే ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలవాలని, ఆయురా రోగ్యాలుతో క్షేమంగా ఉండాలని కోరుకుం టూ నల్లమాడ మండ ల తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక గ్రామ దేవత సత్యమ్మ తల్లికి 101 టెంకాయ లు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చంద్రబా బుకు, పల్లె రఘునాథ్ రెడ్డి కి జేజేలు పలి కారు. ఈ సైకో ప్రభుత్వంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, చేతగాని పాలనతో రాష్ట్ర అభివృద్ధి అధోగతి పాలు అయిం దని, కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవా లంటే చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అవ్వాలని సత్యమ్మకు ప్రత్యేక పూజలు చేసినట్టు తెలియజేశారు. అదే విధంగా స్థానికంగా అధికారం ఉన్నా లేకు న్నా ప్రజలందరికీ అందుబాటులో ఉం టూ వారి కష్టాల్లో నష్టా ల్లో అండగా ఉంటున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్ట పర్తిలో భారీ మెజారి టీతో గెలుపొందాలని ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమంలో మండ లంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు, కుల సంఘ నాయకులు, మైనార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్ సరస్వతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికలలో మండల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను బుధవారం తాసిల్దార్ సరస్వతి సిబ్బందితో కలిసి పరిశీలించారు. పో లింగ్ ప్రశాంతంగా జరి గేలా అవసర మైన ముందస్తు భద్రతా, రక్షణ చర్యలు, ఓటర్ల కు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం చర్యలు తీసుకుం టామన్నా రు. ఈ కార్యక్రమంలో డిటి ప్రసన్నకు మార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు : సిఐ



**అమడగూరు, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాల కు పాల్ప డితే వారిపై కఠినంగా చర్యలు ఉంటాయని నల్లమాడ సిఐ రాజేం ద్రనాథ్ యాదవ్ హెచ్చ రించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి, స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలిం చారు. పెండింగ్ లో ఉన్న పూర్వపు కేసుల ను సత్వరమే పరిష్క రించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమా లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్ప వని హెచ్చరిం చారు. ఇప్పటినుంచి పోలీ సులు రాత్రి వేళలో గస్తీలను ముమ్మరం చేసి చేసి అసాంఘిక కార్యక్రమాలపై పోలీ సులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపా రు. అమడగూరు మం డలం కర్ణాటక సరిహ ద్దు మండలం కావడం తో కర్ణాటక మద్యం,, గుట్కా, మాదక ద్రవ్యాలు తరలిస్తున్న వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి కేసులు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. మండలంలో పోలింగ్ బూతు లు పరిశీలించి సమ స్యాత్మక పోలింగ్ బూ త్లను గుర్తించి నివేదిక తయారు చేయాలని కోరారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే ఆయా గ్రామాల ప్రజలు స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలను సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ కోరారు. అలాగే గ్రామాల్లో గొడవలకు పాల్పడిన వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బలరాం, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, ఆదినారా యణ, సిబ్బంది భాస్కర్, చంద్రహాస్, రత్నాకర్, భార్గవ్, మున్నిలు పాల్గొన్నారు.

# బీసీలకు రక్షణ చంద్రబాబుతోనే సాధ్యం..

### – బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రంగయ్య



తనకల్లు, మేజర్ న్యూస్ : బీసీలకు రక్షణగా నిలి చే చట్టాలను తెచ్చి బీసీలుగా అండగా నిలి చేది టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే అని బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రంగయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎస్ ఎంఎస్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం మం డల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, బీసీ నాయకుల ఆధ్వర్యంలో జయహో బిసి సదస్సు నిర్వహిం చారు. ముందుగా ఎన్టీ ఆర్ చిత్రపటానికి పూలమాల లేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రంగయ్య మాట్లాడు తూ బడుగు, బలహీన వర్గాల కు అండగా నిలి చాలని ఆ వర్గాలకు రిజర్వేషన్ తీసుకొచ్చి న ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్పొరే షన్ లోను ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చా క ఒక్క రూపా యి కూడా కార్పొరే షన్లకు ఇవ్వలేద న్నారు. ముఖ్యంగా గతంలో బీసీలకు రాజ కీయ పదవులకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే ఈ ప్రభుత్వం వాటిని 24 శాతం కల్పించడంతో ఎంపీటీ సీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు ఇలా పలు పదవులకు రాష్ట్రవ్యా ప్తంగా 17వేల మంది బీసీలు పదవులు కోల్పోవాల్సి వచ్చింద న్నారు. అందువలన బీసీలంతా ఏకతాటి పైకి వచ్చి రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రిగా, కందికుంట వెంకటప్రసాద్ ఎమ్మె ల్యేగా చేసుకోవా ల్సిన బాధ్యత బిసిలపై ఉంద న్నారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీ నర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ మండల కన్వీ నర్ శంకర్నాయుడు, బీసీ సెల్ జిల్లా ఉపా ధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ, బి సీ సెల్ నియోజవర్గ పరిశీలకురాలు వహీదా, పర్వీన్ భాను, వాల్మీకి సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయ ణస్వామి, వడ్డెర్ల సంఘం జిల్లా అధ్య క్షుడు రవి, రజక సంఘం నియోజవర్గం అధ్యక్షుడు వేమనారా యణ, బీసీ నాయ కులు జిల్లా రవి, రమణయ్య, శివరాం, జరిపిటి రవి మహిళా మండల అధ్యక్షురాలు తోట సరోజమ్మ నాగేం ద్రప్రసాద్, బ్రహ్మానంద రెడ్డి, హరినాయక్, పీజీ మల్లికార్జున, శోభారాణి, ప్రభాకర్ రెడ్డి, డేగానివారిపల్లి శంకర్ నాయుడు, మహబూ బ్ బాషా, చిన్నప్ప, జనసేన ఎంపిటీసీ అమర్ కార్తికేయ తదిత రులు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికలకు కార్యాచరణ

### – నూతన ఎస్సై నరసింహుడు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల నేప థ్యంలో పట్నం స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్య కలాపాలు జరగకుం డా, ప్రశాంత వాతా వరణంలో ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని బుధవారం నూతన ఎస్సైగా పదవి బాధ్య తలు స్వీకరించిన నరసింహుడు తెలి పారు. పట్నం స్టేషన్ పరిధిలో సమస్యా త్మక, ఫ్యాక్షన్ గ్రామాలుగా గుర్తింపు పొందిన వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామ న్నారు. ఎన్నికల సమ యంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా ముందస్తు చర్యలు చేపడతామని, అల్ల ర్లకు పాల్పడే వారిని అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వారి పైన గట్టిగా చేపడతా మన్నారు. స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యక లాపాలు, శాంతి భద్రత లకు విఘాతం కల్పించే చర్యలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. నాటుసారా తయారీ విక్రయాలకు పాల్పడే వారి పైన చర్యలు తీసుకుంటా మన్నారు. తమ ప్రాంతాల లో ఎవరైనా అనుమానస్పదంగా సంచరిస్తున్న, అసాం ఘిక కార్యకలా పాలకు పాల్పడే అవకాశం ఉన్న అటువంటి సమాచారం తెలిసినా ప్రజలు పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు.

## పోలీసుల అదుపులో ఆశా కార్యకర్తలు

ముదిగుబ్బ మేజర్ న్యూస్ : తమ సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో చేపట్టిన కార్యక్రమానికి వెళుతున్న ఆశా వర్కర్లు ముదిగుబ్బ పోలీసులు అదుపు లకు తీసుకున్నారు. కార్యకర్తలు ముదిగుబ్బ పోలీస్ స్టేషన్ కు రాకమునుపే పోలీసులు రైల్వే స్టేషన్లో వేచి ఉండడం జరిగింది. ధర్నాకు తరలి వెళ్లకుండా పోలీసులు అడ్డుప డడంపై ఆశా వర్కర్లు పోలీసులు తీరు పట్ల తీవ్ర విమర్శలు చేశారు.

## మడకశిర నగర పంచాయతి కమిషనర్‌గా రంగస్వామి



మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర నగర పంచాయితీ తి కమిషనర్ గా రంగస్వామి బుధవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కాగా గతంలో ఇక్కడ కమీషర్ గా పనిచేసిన ప్రభాకర్ రావును నగరి కి బదిలీపై వెళ్ళారు. స్వీకరించారు . నూతనంగా భార్యతలు తీసుకున్న రంగస్వామి అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నగరపంచాయితి కార్యాలయ సిబ్బంది నూతంగా భాధ్యతలు చేపట్టిన కమిషనర్ కు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలుకుతు సాలువా కప్పి సన్మానించారు.

## ఎంపీపీను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీవో



లేపాక్షి మేజర్ న్యూస్:– మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో బువారం నాడు నూతనంగా బాధ్యతలను తీసుకొన్న ఎంపీడీవో వాసుదేవ గుప్తా ఎంపీపీ వెంకటరత్నమ్మ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి లీలావతి, సర్పంచులు ఆదినా రాయణ, వసుందర, మంజునాథ్, కో ఆప్షన్ సభ్యుడు బషీర్, ఎంపీ టీసీ సభ్యురాలు బాగమ్మ , నాయకులు చలపతి ,నాయనపల్లి తిప్పన్న ,శంకరరెడ్డి , మైనారిటీ సెల్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఎం.సి అధికారుల నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి 50 సంవత్సరాల భారీ వృక్షాలను కూల్చివేశారు. రోడ్డు వైపు ఉన్న చెట్లను తొలగించాలంటే అటవీ శాఖ అధికారులు వచ్చి వాటిని పరిశీలిస్తారు. వృక్షాలకు ధరను నిర్ణయించి నరికివేతకు అనుమతి ఇస్తారు. తరువాత రెవెన్యూ, ఇతర అనుమతులు ఇస్తారు. ఇవేవీ లేకుండా తమ భవనం అడ్డుగా ఉందని అడ్డు తొలగించడం దేనికి నిదర్శనం. అది 50 ఏళ్లుగా పెరుగుతున్న మహా వృక్షం అందరికీ ప్రాణవాయు అందిస్తున్న వేపచెట్టు. ఆధునాతన భవన్ అడ్డు వస్తుందని నరికి వేశారు. ఇది తమ స్థలంలో ఉందని ఆ యజమానులు బుధవారం ఎవరి అనుమతులు లేకుండా నరికివేశారు. ఈవిషయం నగర పాలక సిబ్బంది కి మరియు కార్పొరేటర్ తెలిసిన పట్టించుకోలేదనే విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. మా స్థలంలో ఉన్న చెట్టును మేము నరుకుంటే మీకేం ఇబ్బంది అంటూ పలు విమర్శలు చేయడం ఆశ్చర్యకరం. దీనిపై ఓ స్వచ్ఛంద కార్యకర్త అటవీశాఖ అధికారులకు తెలిపిన అందుబాటులో లేమంటూ గురువారం పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**నిర్మాణ భవనానికి నిబంధన అతిక్రమించారని నోటీసులు..!**

ప్రస్తుతం నిర్మాణంలో భవనానికి సెట్ బ్యాక్ లు లేవని టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు సైతం ఇచ్చినట్టు సమాచారం. ఓ వైపు భవనానికి అనుమతులు లేవు. మరో వైపు ఏళ్ళ తరబడి ఉన్న వృక్షము తొలగించడానికి అనుమతులు లేవు. కానీ



ఏవి లెక్క చేయకుండా తొలగించారంటే వీరి వెనుక పెద్ద తలకాయ ఉందని స్థానిక వాసులు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద మహా వృక్షాన్ని నరుకుతున్న నగరపాల సిబ్బందికి తెలియక పోవడం అంటూ జరగదని స్థానికులు విమర్శిస్తున్నారు . నగరపాలక సిబ్బంది నిర్లక్ష్యం వహించిన ..అటవి శాఖ అధికారులైన చర్యలు తీసుకుంటారా వేచి చూడాల్సి ఉంది.

# ఇంటిపట్టా లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### – జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

పుట్టపర్తి మేజర్ న్యూస్: గ్రామ వార్డు సచివాలయాల్లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య,జిల్లా అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్, కుల గణన, ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. జిల్లాలో ఇటీవలే కొత్తగా తహసిల్దార్లు, ఎంపీడీవోలు చేరారని వారి పరిధి ఏమిటో వారికి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో నవరత్నాలు–పేదలందరికీ ఇల్లు పథకం కింద లబ్ధిదారుల ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో జరగవలసి ఉందన్నారు. అయితే కొన్ని చోట్ల డేటా వివరాలు లేనందున ఇంకా మొదలు కాలేదన్నారు. జిల్లాలో 253 గ్రామాలలో 34,353 మంది లబ్ధిదారులకు గాను ఇప్పటివరకు 5285 రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. సంబంధిత ఆర్టీవోలు,తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు వారి పరిధిలో ఉన్న గ్రామ వార్డు సచివాలయాలను సందర్శించి అక్కడ రిజిస్ట్రేషన్ పనులు ఎలా జరుగుతున్నాయో గమనించాలని, ఏమైనా సమస్యలు వుంటే తెలుసుకుని తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఆయా సచివాలయాలలో మీ పర్యవేక్షణలో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. కుల గణన జిల్లాలో 95% పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కుల గణన



కార్యక్రమం చేపట్టాలని, ప్రత్యేక మొబైల్ యాప్ లో పొందుపరచాలని వెల్లడించారు. సోమందపల్లి, గాండ్లపెంట ,నల్లమడ, హిందూపూర్ అర్బన్, పుట్టపర్తి అర్బన్ మండలాలలో కుల గణన కార్యక్రమం పురోగతిలో ఉండాలని తెలిపారు. జిల్లాలో 35 వేల క్లెయిమ్స్ ఉన్నాయని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని అందుకు బిఎల్ వోలు కృషి చేయాలన్నారు. ఇప్పటికే కొంతమంది బిఎల్ఓ లకు షోకాజ్ నోటీసులు అందజేయడం జరిగిందని,క్లెయిమ్స్ నిర్లక్ష్యం వహించిన బిఎల్ఓపై క్రిమినల్ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్లెయిమ్స్ ఏవైనా తొలగించాలంటే కచ్చితంగా జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకుని వారి అనుమతితో తొలగించాలన్నారు. క్లైములు ఆడిషన్ చేయాలన్న నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో అన్ని రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి అడిషన్ కార్యక్రమం పూర్తిచేయాలన్నారు. ప్రతి ఒక్క క్లైమ్ పరిష్కరించాలంటే కచ్చితంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకే పరిష్కరించాలని తెలిపారు ఈ టెలికాన్ఫరెన్స్లో పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, కదిరి, ధర్మవరం, పుట్టపర్తి ఆర్డీవోలు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్సై

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : ఈసీ ఆదేశాల మేరకు, ఇటివలె ఎస్ఐల బదిలీల్లో భాగంగా బుక్కపట్నం ఎస్ఐగా పని చేస్తున్న నరసింహులు పట్నం ఎస్ఐగా బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ,బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ నీ ఎస్పీ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. మండలంలో బాగా పనిచేసే సమస్యలపై దృష్టి సారించి మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్పీ గారు సూచించారు.




## సత్తెమ్మ దేవాలయంలో తెలుగు తమ్ముళ్ల పూజలు..

పుట్టపర్తి మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి సత్యమ్మ దేవాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూజలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో సత్తెమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలన్నా, పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ రఫీ, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.



సత్యమ్మ దేవాలయం వద్ద టెంకాయలు కొడుతున్న టిడిపి నేతలు

## పేపర్ ప్లేట్ల యూనిట్ ప్రారంభం

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : స్వయం సహాయక సంఘ సభ్యులకు సుస్థిర జీవనోపాధి కల్పించడంలో భాగంగా మెప్మా సంస్థ పట్టణ ప్రగతి యూనిట్లకు శ్రీకారం చుట్టింది. బుధవారం పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో ప్రగతి పట్టణ సమైక్య ద్వారా 2 లక్షల 42 వేల పేపర్ ప్లేట్ల తయారు యూనిట్ ను మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి, కమిషనర్ అంజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వయం సహాయక సభ్యులు జీవనోపాధి కల్పించడంలో భాగంగా మెప్మా సంస్థ ఆధ్వర్యంలో ఈ యూనిట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ యూనిట్ ద్వారా సంఘ సభ్యులు లాభాలు ఆర్జించాలని అప్పుడే యూనిట్ కు మంచి పేరు వస్తుందన్నారు. ఈ విధంగా స్వయం శక్తితో పట్టణంలో మరిన్ని యూనిట్లు ప్రారంభించి సంఘ సభ్యులకు ఉపాధి కల్పించాలని కోరారు. మెప్మా జిల్లా అధ్యక్షురాలు సాయి లీల రెడ్డి మాట్లాడుతూ, ఈ యూనిట్ కు ప్రారంభానికి ముందు సభ్యులకు సాంకేతిక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ యూనిట్ కు 39600 సబ్సిడీ మంజూరు అయిందన్నారు. ఇలాంటివి మరిన్ని యూనిట్లను ప్రారంభించడానికి మెప్మా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కోటా సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, తిప్పన్న, పట్టణ వైసిపి కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్లు సాయి గీత, కో ఆప్షన్ నెంబర్ రఫీ, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కవిత రెడ్డి, మెప్మా సిబ్బంది రమాదేవి, ఆదినారాయణ, యూనిట్ నిర్వహణ సభ్యులు పి. మహబూబ్ బి, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.



## పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంకు ప్రాధాన్యత..

### – డిఎల్‌పిఓ శివకుమారి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : నిరుపేదలకు సొంత ఇల్లు అందించాలన్న ఆశయంతో ప్రభుత్వం చేపట్టిన పేదలందరికీ ఇల్లు కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేయాలని, అలాగే పేదలకు మంజూరు చేసిన పట్టాల రిజిస్ట్రే షన్ కు ప్రాధాన్యత ఇవ్వాలని డిఎల్పిఓ శివకుమారి సచి వాలయ సిబ్బందికి సూచించారు. బుధ వారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం–4 ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వ హించారు. సచివాల యాల ద్వారా ప్రజలకు అందించే సేవలు సకాలంలో అందించా లన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు మంజూ రు చేసిన ఇంటి స్థలాలకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా లబ్ధిదారులకు శాశ్వత హక్కులు కల్పించేలా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేపట్టిందన్నారు. తద్వారా ప్రభుత్వం అందించే ఇంటి పట్టాలు దుర్వినియోగం కాకుండా రక్షించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్డీ కృష్ణ కుమార్, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.



## చేనేతల ఆత్మహత్యలకు

# వైసీపీ అసమర్థ విధానాలే కారణం



**ధర్మవరం మేజర్ న్యూస్ :** చేనేతల ఆత్మహత్యలకు వైసీపీ అసమర్థ విధానాలే కారణమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతంకాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్లు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో 38వ వార్డులో నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు పట్టణప్రచార కమిటి ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్బంగా వారుమాట్లాడుతూ...నేతన్నలు నేసిన పట్టుచీరలకు సరైన గిట్టుబాటు ధర లభించక పెట్టుబడి కోసం చేసిన అప్పులు సకాలంలో చెల్లించకలేక ప్రభుత్వం ఆదుకోక ఆకలిచావులకు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. టీడీపీ హయాంలో చేనేతలకు అనేక సంక్షేమపథకాలు అమలు చేసిందన్నారు. కార్మికులకు రుణమాఫీ, ఆదరణ పథకంకింద చేనేతలకు పనిమ ఎట్లు అందించడం, బీసీ కార్పోరేషన్ ద్వారా చేనేత కార్మికులకు విరివిగా రుణాలు అందజేసి ఆర్థికంగా చేనేత వ్యవస్థను ప్రోత్సహించడం, ముడిపట్టుపై సబ్సిడీ అం దించడం తదితర కార్యక్రమాలన్నీ చేనేతలకు చేయూత ఇచ్చినఘనత టీడీపీదేనన్నారు. కావున వచ్చే ఎన్నికలలో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమనేని ప్రసాదనాయుడు, శీలామూర్తి, రాళ్లపల్లిషరీప్, కత్తుల బాబ్జి, జిలకరశీన, గోసల శ్రీరాములు, అత్తర్ రహీంబాషా, మాధవరెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పరిశ్రమలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

**- ధర్మవరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చేనేత పరిశ్రమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపతకన ఆదుకోవాలని సిపిఐ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి మధు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివానగర్లో గల పది కుటుంబాలు సిపిఐ పార్టీలోకి చట్టా రవి వర్ధన్, చెన్నంపల్లి శ్రీనివాసులు, విజయభాస్కర్ తదితర కుటుంబాల వారు చేరారు. అనంతరం మధు పార్టీ కండువా కప్పి వారిని ఘనంగా ఆహ్వానించారు. తదుపరి వారు మాట్లాడుతూ చేనేత పరిశ్రమలు కాపాడుకోవాలంటే యువకులు కార్మికులు అధిక సంఖ్యలో సిద్ధమవుతూ, ఐక్యతగా పోరాడాలని వారు తెలిపారు. ఇప్పటికే చేనేత కార్మికులు సరియైన గిట్టుబాటు ధర లేక, నేసిన చీరకు సరైన ధర లేక, అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల వైపు ఉండి సమస్య పరిష్కారానికి గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. పార్టీలో చేరిన వారు సైనికుల పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, వెంకటస్వామి, నాయకులు పోలా లక్ష్మీనారాయణ, శ్రీధర్, శ్రీనివాసులు, ఆది, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణకు పకడ్బందీ చర్యలు



**ఉరవకొండ. మేజర్ న్యూస్ :** నులిపురుగుల మూలంగా పిల్లలు అనేక రుగ్మతుల బారిన పడి , వీటివల్ల శారీరక, మానసిక ఎదుగుదల క్షీనిస్తుందని రాకెట్ల, పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ వెంకటేష్ నాయక్, డాక్టర్ పి.వి అనికేత్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 9న నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సంబంధిత శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఎంపీపీ నరసింహులు చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ నాయక్, డాక్టర్ పి.వి అనికేత్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు నులిపురుగుల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బందికి దిశా, నిర్దేశం చేశారు. 1 నుంచి 18 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. ఫిబ్రవరి 9 వ తేదీ మధ్యాహ్నం భోజనం తర్వాత మాత్రలు ఇవ్వాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు డాక్టర్ వెంకటేష్ నాయక్, డాక్టర్ పి.వి అనికేత్ తెలిపారు. పాఠశాలలకు వెళ్లే పిల్లల్లో నులి పురుగుల వలన రక్తహీనత కలుగుతుందని, తద్వారా పిల్లలకు చదువు పట్ల ఆసక్తి తగ్గడం, సరైన శారీరక మానసిక వికాసం జరగకపోవడం లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు చేతుల శుభ్రత, మరుగుదొడ్ల వినియోగం గురించి అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం డి వార్మింగ్ పోస్టర్లను ఎంపీపీ వెలిగొండ నరసింహులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ, ఎస్ ఎం డి షఫీ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తిరుపాల్ బాయ్, రాజమ్మ, హెల్త్ అసిస్టెంట్ నిమ్మల వెంకటేష్, రఘునాథ్ రెడ్డి, సి ఓ భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చిన బొంబాయి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని పిన్నేపల్లి గ్రామంలో గత కొంతకాలంగా త్రాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే నూతన బోరు వేయించి త్రాగునీటి సమస్య లేకుండా చేశారు. బుధవారం గ్రామంలోకి త్రాగునీటి బోర్ వద్ద పూజా కార్యక్రమం నిర్వహించి నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాసా చంద్రమోహన్, బొంబాయి బ్రదర్స్, ఎంపీటీసీ సభ్యులు రాజు రామ్మోహనం, పండు శ్రీరాములు, వీరయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి కరపత్రాలు

## విడుదల చేసిన వివేకానంద యోగ సెంటర్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :**



ధర్మవరం పట్టణంలోని సాంస్కృతిక మండలి మేడ పైన ఫిబ్రవరి 16వ తేదీ శుక్రవారం ఉదయం ఆరు గంటల నుంచి రథసప్తమి ప్రోగ్రాం వివేకానంద యోగ కేంద్రం ధర్మవరం బ్రాంచ్ వారు, ఆధ్యాత్మిక యోగా కేంద్రం ( డైవోషనల్ డివినెటి ) యోగ సెంటర్ వారు సంయుక్తంగా, సాంస్కృతిక మండలి వారి సహకారంతో సూర్యుని జయంతి రథసప్తమి సందర్భంగా 108 సూర్య నమస్కారాలు చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్క యోగా స్టూడెంట్స్ పాల్గొని రథసప్తమి వేడుకలను జయప్రదం చేయవలసిందిగా ఆర్గనైజర్ నరసింహులు కోరుతున్నారు. ఈ కార్యక్రమం అయిన తర్వాత అల్పాహారం ఏర్పాటు చేయడమైనది. ముఖ్య గమనిక పురుషులైతే వైట్ షర్టు బ్లాక్ ప్యాంటుబీ స్త్రీలైతే వైట్ అండ్ వైట్ వేసుకొని రావాలని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో తవిశల నాగభూషణ్ రెడ్డి, సుబ్బయ్య శెట్టి, టీచర్ నాగరాజు, మరియు యోగ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను విస్మరించిన ముఖ్యమంత్రి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** గత ఎన్నికల ముందు ప్రజలకు సీఎం జగన్మో హన్ రెడ్డి ఇచ్చిన హామీలు విస్మరించి, మరోసారి ప్రజలను మభ్యపెట్టడానికి చూస్తున్నారని మండల తెదేపా నాయకులు ఆరోపిం చారు. బుధవారం మండల కేంద్రం లోని అభయహస్త ఆంజనే యస్వామి ఆలయం 101 టెంకాయలు కొట్టి రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయు డు, పుట్టపర్తి నియోజ కవర్గంలో మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి నాయకత్వంలో తెదే పా అఖండ మెజార్టీ సాధించాలని కోరుకొం టూ పుజాలు చేశారు. ఈ సందర్భంగా మండ ల కన్వీనర్ జయ చంద్ర, మాజీ సొసైటీ అధ్యక్షుడు పిట్టా ప్రభాకరరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంజనప్ప, నిజాం తదితరులు మాట్లా డుతూ మహిళలకు మద్యపాన నిషేధం చేస్తానని, ఉద్యోగులకు సిపియస్ రద్దు చేస్తా మని, నిరుద్యోగులకు ప్రతి ఏటా లక్ష ఉద్యోగాలు కల్పిస్తా మని , రైతులందరికి ఉచిత బోర్లు వేస్తానని సీఎం జగన్మోహనరెడ్డి ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, అధికా రంలోకి వచ్చిన తరు వాత పూర్తిగా పక్కన పెట్టడం జరిగింద న్నారు. 2024 ఎన్ని కల ముందు మరోసారి మోసపు వాగ్దానాలు చేసి అధికారంలోకి రావాలని కలలు కంటు న్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకరరెడ్డి, పార్లమెంట్ తెలుగు రైతు కో ఆర్డినేటర్ జాకీర్ హు స్సేన్, పిట్లా సుధాకర్, ఈ.ఆంజనేయులు, డ్రిప్ నాగరాజు, పొగాకు షబ్బీర్, మాజీ డీలర్లు గాంగాద్రి, అంజనరెడ్డి, ఆరిఫ్, చంద్రాయుడు, చాంద్ భాష, మస్తన మ్మ, షానవాజ్, ఆనం దరెడ్డీ, ఇర్షద్, వెంకట రంగారెడ్డి, చాను, సాంబశివారెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొ న్నారు.

## బాలికల చదువు విలువ,

## బాల్య వివాహాలతో నష్టాలపై అవగాహన

**కుందుర్పి, మేజర్ న్యూస్ :**



సమాజంలో బాలికలు చదువుకోవటం వల్ల కలిగే లాభాలు, గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై గ్రామ ప్రజలకు ఋషి కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన కార్యక్రమం కల్పించారు. మండల కేంద్రమైన కుందుర్పి ఋషి డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు జంబు గుపల గ్రామంలో వారం రోజుల నుండి నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ క్యాంప్లో భాగంగా బాలికల చదువుకోవడం వల్ల కలిగే లాభాలు బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై బుధువారం గ్రామ ప్రజలకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ అరుణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజెంటేషన్ కార్యక్రమంలో అనేకమంది గ్రామప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు చదువుకోవడం వల్ల వారి కుటుంబం మొత్తం అక్షరాసులు అయ్యే అవకాశం ఉందని, నేటి కంప్యూటర్ సమాజంలో కూడా బాల్యవివాహాలు జరగటం బాదాకారం. బాల్యవివాహాలు చేయడంవల్ల వారికి కలిగే నష్టాలు బాల్యవివాహాలను ప్రోత్సహించే వారికి ప్రభుత్వం విధించే శిక్షల గురించి అవగాహన కల్పించారు. అనంతరం పలు దేవాలయాలు, ప్రార్థన మందిరాల్లో అపరిశుభ్రతను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఎంఈఓ-2 సమస్యలను పరిష్కరించాలి

**– సమగ్ర శిక్ష ఏపీసీకి ఆ సంఘం నాయకుల వినతి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** క్షేత్రస్థాయిలో ఎంఈఓ2 లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఏపీసీ వరప్రసాద్ రావు కు ఎంఈఓ-2 జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సైన్స్ సెంటర్ లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భవాని శంకర్, ప్రధాన కార్యదర్శి నారపరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత ఎనిమిది నెలలుగా ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో ఎంఈఓ- 2 లు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అందుకు మన జిల్లా అన్ని ప్రోగ్రాములలోనూ అగ్రస్థానంలో ఉండడమే నిదర్శనమన్నారు. ఇంతటి గురుతర బాధ్యతలను నెరవేరుస్తున్న ఎంఈఓ- 2 లు జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఎంఆర్సి లో రెండు గదులు ఉన్నప్పటికీ చాలాచోట్ల ఎంఈఓ- 2 లకు ప్రత్యేక గది కేటాయించలేదన్నారు.కాబట్టి ఎంఈఓ-1 కి ఒక గది, ఎంఈఓ- 2 కి ఒక గది కేటాయించాలన్నారు. అలాగే ఎంఆర్సి సిబ్బందికి తగిన అకామిడేషన్ చూపించాలన్నారు. వివిధ పథకాల అమలు పూర్తిస్థాయిలో చేయాలంటే ఎం ఆర్ సి సిబ్బంది, సీఆర్పీల సహకారం అవసరము అని, వారి జీతం క్లైమ్ లో ఎంఈఓ -1 తో పాటు ఎంఈఓ- 2 సంతకం కూడా తప్పనిసరి చేయాలన్నారు. ఎంఈఓ- 2 పోస్ట్ నూతనంగా క్రియేట్ చేశారు కాబట్టి టేబుల్, కుర్చీ, అల్మరా ,కంప్యూటర్, ప్రింటర్ మిషన్ సౌకర్యాలు వెంటనే కల్పించాలన్నారు. ఎంఆర్సి గ్రాంట్ ను త్వరగా మంజూరు చేయాలనీ, ఎంఆర్సి గ్రాంట్ అకౌంట్ హెూల్డర్ గా ఎంఈఓ-1 తో పాటు ఎంఈఓ- 2 ను అకౌంట్ హెూల్డర్ చేయాలన్నారు. ఎంఈఓ- 2 లకు ఫీల్డ్ విజిట్ కు ఎఫ్ టి ఏ మరియు జిల్లాస్థాయి మీటింగ్ కు వచ్చినప్పుడు టీఏ, డీఏలు వర్తింపజేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ అన్ని రకాల స్కీముల ను మా జాబ్ చార్ట్ మేరకు నిర్వర్తిస్తామన్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 జిల్లా గౌరవాధ్యక్షులు లింగా నాయక్,కోశాధికారి తిప్పేస్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు తిమ్మప్ప,రామ గోవిందరెడ్డి, వెంకట రమేష్,గురుప్రసాద్,ఓబుళపతి, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# చలో అసెంబ్లీ ముట్టడి విజయవంతం



**శింగనమల మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పంచాయతీలకు నిధులు విడుదలలో చేసిన మోసాన్ని నిరసిస్తూ బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడి విజయవంతంగా ముగిసిందని ఆ సంఘం రాష్ట్ర నాయకులు దేగల కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు రాజీలేని పోరాటాలు చేస్తాం ఇంకా ఉద్యమాన్ని ఉధృతం చేసి జగన్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు సర్పంచుల సంఘం పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి విజయవంతంగా జరిగింది.నాలుగు ప్రదేశాల్లో సర్పంచులు ఆందోళన చేశామని తెలిపారు.అసెంబ్లీ గేటు ముందు, మందడం గ్రామ సెంటర్లో, విజయవాడ ఆర్టీసీ బస్టాండ్ లో, ఉయ్యూరు లోని రాజేంద్రప్రసాద్ నివాసం వద్ద నిరసన తెలిపారు. నాలుగు ప్రదేశాల్లో వందలాది మంది సర్పంచులు పోలీసుల అక్రమ అరెస్టులను దాటుకొని "ఛలో అసెంబ్లీ" విజయవంతం చేసిన నవ్యాంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతవరకు అసెంబ్లీ గేటు వద్దకు వెళ్లి నిరసన మొట్టమొదటి సంఘం మా సర్పంచుల సంఘం అని జగన్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, పోలీసులతో రెండు రోజుల ముందే హౌస్ అరెస్టులు చేయించినా మా సర్పంచుల ఉద్యమ స్ఫూర్తి ముందు అవి నిలవలేవని తెలిపారు. మలిదశ ఉద్యమంలో ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం మొదటిది మాత్రమేనని, ముందు ముందు జగన్ ప్రభుత్వానికి మా సర్పంచుల తడాఖా ఏంటో చూపిస్తామని ఆయన వైసీపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పాముదాయిలో... తెలుగుదేశం రెపరెపలు

- వైసిపి నుండి 68 కుటుంబాలు తెదేపాలోకి
- మునిరత్నం పిలుపుతో మాజీ మంత్రి సునీతకి జనహారతులు
- వేలాది మందికి సహబంతి భోజనాలతో విందు
- ఇక్కడ నేను అక్కడ శ్రీరామ్ ఆశీర్వదించాలని కోరిన సునీత



అనంతపురం, మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాముదాయిలో తెలుగుదేశం జెండా రెపరెపలాడింది. ప్రధాన జాతీయ రహదారుల గుండా పెద్దపెద్ద ఫ్లెక్సీలు తెలుగుదేశం వారివి ఓ పండుగల ఏర్పాటు చేశారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 68 కుటుంబాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు, నాయకులు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలోనే బలిజ కులస్తులలో బలమైన నాయకుడిగా గుర్తింపు ఉన్న శ్రీ సాయి మహేశ్వర ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కే. మునిరత్నం పిలుపుమేరకు గ్రామాలకు గ్రామాలు తెలుగుదేశం కండువాలు పుచ్చుకున్నారు. అంతేకాదు సహబంతి భోజనాలతో గ్రామస్తులతో మమేకమై విందును ఆరగించారు. తెలుగుదేశం ముఖ్య నాయకులు కలివిడిగా కలిసిపోయి మర్యాదపూర్వకంగా మాట్లాడుకున్నారు. ఈ మొత్తం కార్యక్రమం ఓ పండుగల పాముదాయ్ మొత్తం సంబరంలా మునిగింది . ఇక్కడ నేను ధర్మవరంలో శ్రీరామ్ అనంతపురం రూరల్ పరిధిలోని పాముదాయి గ్రామానికి వచ్చిన పరిటాల సునీతకు పూల వర్షంతో నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలో అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిటిసి కే.లక్ష్మీ, కే.విశ్వనాథ్ , వైస్ సర్పంచ్ రజిని, వెంకటరమణ , స్టోర్ డీలర్ శ్రీనివాసులు, సింగల్ విండో మాజీ డైరెక్టర్ కె పెద్దన్నతోపాటు సుమారు 68కుటుంబాల వారు టీడీపీలోకి చేరారు. వారందరికీ కండువాలు కప్పి సునీత పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో టీడీపీ నుంచి వైసీపీకి వెళ్లి తప్పు చేశామని.. రాష్ట్రం కానీ రాప్తాడు నియోజకవర్గంకాని అభివృద్ధి జరగాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని నాయకులన్నారు. పరిటాల సునీతను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నాయకులు అన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ పాముదాయి గ్రామం అంటే.. నాకు పుట్టినిల్లు లాంటిదని.. ఇక్కడి ప్రజలు తమ ఆడబిడ్డగా భావిస్తారన్నారు. ఈ గ్రామానికి ఏకష్టం వచ్చినా నాకు వచ్చినట్టేనని సునీత అన్నారు. గతంలో కూడా పరిటాల రవి పాముదాయి గ్రామస్థులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడే వారని.. ఆయనకు చాలా ఇష్టమైన వ్యక్తులు ఈ గ్రామంలో ఉన్నారన్నారు. అప్పటి నుంచి తెలుగుదేశం పార్టీ వైపు ఉన్న వారు.. గత ఎన్నికల్లో కొందరి మాయ మాటలు నమ్మి వైసీపీ వైపు వెళ్లారని..కానీ ఇప్పటికైనా వాస్తవం తెలుసుకుని వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. వచ్చేది తెలుగుదేశం పార్టీనేనని అంతా ధైర్యంగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. మరోవైపు రాప్తాడులో నేను ఎమ్మెల్యే కాబోతున్నానని.. అలాగే ధర్మవరంలో శ్రీరామ్ ఎమ్మెల్యే అవుతాడని.. మీ ఏ కష్టం వచ్చినా మేము ఉన్నామన్నది మర్చిపోవద్దన్నారు.



# బీసీలందరూ కలిసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దాం



రొళ్ల, మేజర్ న్యూస్ : జయహెూ బీసీ సదస్సు కార్యక్రమం భాగంగా గోరంట్ల తనకల్, కదిరి మండల కేంద్రంలో జరిగిన టీడీపీ జయహెూ బీ సీ సదస్సు లో రాష్ట్ర కుంచెటి వక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వీ ఎం పాండురంగప్ప పాల్గొన్నారు. బుధవారం అధ్యక్షులు బిసి సెల్ ఒంటిమిది రంగయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు బి.కె పార్థసారథి, కదిరి ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ కురుబా సాధికార సమితి స్టేట్ అధ్యక్షులు రమణ, వడ్డే స్టేట్ అధ్యక్షులు వెంకటేష్ గారు తెలుగు యువత కోఆర్డినేటర్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి ఎం పాండురంగప్ప మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశం మేరకు జై హెూ బీసీ సదస్సు కార్యక్రమంలో భాగంగా ప్రతి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న అందులో భాగంగానే తనకల్ గోరంట్ల కదిరి మండల కేంద్రంలో నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో బీసీ లందరూ ఏకమై నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసే వరకు ప్రతి ఒక్కరూ సైనికులు వలే పని చేయాలని గత ఐదు సంవత్సర కాలంలో బీసీలపై జరిగినటువంటి అన్యాయాలు అక్రమాలను దాడులు హత్యలు బీసీలకు ఏ ఒక్కరికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాల పోలేదని వీటినన్నిటినీ ప్రజల్లోనికి ప్రతి ఓటరుకు ప్రతి గడపగడపకు వివరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన తెలిపారు.

# అనారోగ్యంతో పాత్రికేయుడు మృతి...

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎస్సీ మాల కాలనీకి చెందిన విజయ్ కుమా ర్ బాబు గతంలో కాకతీయ మండల రిపోర్టర్ గా పని చేస్తూ కొన్ని నెలల నుండి అనారోగ్యం పాలై, మంగళవారం మృతి చెందారు. మండలం లోని ప్రజా సమస్యల ను తన వార్త ప్రచుర ణల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేసి ప్రజా మన్ననలను పొందా రు. ఒక్కగానొక్క కొడుకు మరణించ డంతో తల్లి మునెమ్మ కన్నీరు మున్నీర య్యారు. మృతునికి భార్య ఇద్దరు, కుమారులు కలరు.

# 9వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: భవన నిర్మాణ కార్మి కులు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంతో తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. ప్రభు త్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ.. కార్మికులు తొమ్మిది రోజులు నిరా హార దీక్ష చేస్తున్న స్థానిక ప్రజా ప్రతినిధి, అధికారులు సమస్యల గురించి పట్టించుకో వడం లేదని భవన నిర్మాణ కార్మికులు మండిపడ్డారు. రెక్కాడితేగానే,డొక్కాడని పరిస్థితిలో ఉన్నా రు. జీవనోపాదులకు కష్టముగా మారిందని, ఈ దీక్షను తాత్కాలి కంగా విరమింప చేస్తూ తర్వాత కార్యాచరణ. రూపొందించుకొని, ఉద్యమాన్ని. కొనసాగి స్తామన్నారు. ఈ కార్య క్రమంలో వివి రమణ. శ్రీరాములు, కుల్లాయప్ప, భవన నిర్మాణ కార్మిక సంఘ కార్య దర్శి రవి, సహాయ కార్యదర్శి కేశవ, అధ్యక్షులు కిష్టప్ప, సూరి, సురేంద్ర, శ్రీనివాసులు, మహేం ద్ర, మనీ, గంగాదేవి, గంగా పాల్గొన్నారు.

# బీసీ బెస్తల భరోసా బాట కార్యక్రమం



శింగనమల మేజర్ న్యూస్ : బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర. ఆదేశాల మేరకు టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాదగిరి రాంప్రసాద్ అధ్వర్యంలో మండల కేంద్రంలోని సాయిబాబా గుడి వద్ద బెస్త కులస్థులతో సమావేశం బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమాన్ని...ప్రస్తుత ప్రభుత్వములో జరిగిన అన్యాయాలపై... వివరించే కర పత్రాలను పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రిగా చేసుకుంటేనే అన్ని రకాలుగా బెస్తలకు మేలు జరుగుతుందని, అలాగే భవిష్యత్ గ్యారంటీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బెస్త సాధికార కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలను చేసిన తనిఖీ చేసిన ఎంపీడీవో

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని నాలుగు గ్రామ సచివాలయాలను బుధవారం ఎంపీడీవో నాగ శేషా చలరెడ్డి పరిశీలించారు. సచివాలయాల ద్వారా ప్రజలకు అందు తున్న సేవలను సౌక ర్యాలను తెలుసుకు న్నారు. సమస్యలు పరిష్కారానికి వచ్చే ప్రజల పట్ల గౌరవప్ర దంగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు సత్వరమే సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని, విధులకు సక్రమంగా హాజరు కాని వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



# యు.ఐ (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులు తగ్గించండి

**- జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం**

**- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జిల్లాలోని ఎస్సై, ఆపైస్థాయి పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళలపై నేరాలు జరుగకుండా ప్రత్యేక దృష్టి సారించాలి. ముఖ్యంగా ఈ నేరాల నియంత్రణ కోసం ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గత ఎన్నికలలో జరిగిన నేరాలను సమీక్షించి ఆయా ప్రాంతాల్లో ఈసారి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని అందరు పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ముందస్తు ప్రణాళికలు, చర్యలు అవసరం అని తెలిపారు. ఫ్యాక్షన్ మరియు సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా చట్టపరమై చర్యలుండాలి. నేర చరిత కల్గిన వారు, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా కొనసాగించాలి. సత్ప్రవర్తనతో జీవించాలని లేదంటే చట్ఠపరమైన చర్యలు తప్పవని సూచించాలన్నారు. రోడ్డు ప్రమాదాల కట్టడికి కృషిచేయాలి. డిటేల్ యాక్సిడెంట్ రిపోర్టును త్వరితగతిన పంపాలన్నారు. మిస్సింగు కేసులు, గుర్తు తెలియని మృత దేహాల కేసులకు శీఘ్రంగా పరిష్కారం చూపాలి. ఎన్ బి డబ్ల్యూలు పక్కాగా అమలు చేయాలన్నారు. గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన ముగించి కోర్టుల్లో నంబర్లు తీసుకోవాలి. ఈ కేసుల్లో తప్పనిసరిగా నిందితులకు శిక్షలు పడేలా చర్యలుండాలి. కేసులు వీగిపోకూడదు అని తెలియజేశారు. బాధితులకు న్యాయం జరగాలంటే ... నేరం జరిగాక ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశానిర్ధేశం చేశారు. చీటింగ్ కేసులు, దొంగతనాల కేసుల ఛేదింపునకు కృషి చేయాలి...విజిబుల్ పోలీసింగ్ పెంచాలి. బీట్స్ రీ ఆర్గనైజ్ చేయాలన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా వేయండి. సత్ప్రవర్తనతో మెలగాలని సూచించాలన్నారు.

జిల్లా ప్రశాంతత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం హొదాలు మరచి అందరం కలిసి సమిష్టిగా పని చేద్దాం. విధులు సమర్ధవంతంగా నిర్వర్తిద్దాం అని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ఆపాలి. ఇసుక, అక్రమ మద్యంకు తావుండకూడదు. నగదు, విలువైన ఆభరణాల అక్రమ తరలింపు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. గంజాయిపై నిఘా ఉంచాలి. ఎక్కడా విక్రయాలు జరుగకూడదు అని అన్నారు.

జిల్లాలో మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగులకు తావుండకూడదు. కింది స్థాయి మట్కా బీటర్ నుండీ నిర్వాహకుల వరకు ఎవర్నీ వదలొద్దు అని తెలిపారు. పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రజల సమస్యలను పక్కాగా వినాలి. చట్ట పరిధిలో న్యాయం చేయాలన్నారు. సామాన్య ప్రజల సమస్యలు/ బాధలను సులువుగా తీసుకోవద్దు. ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకోండి అని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను బలోపేతం చేయండి. గ్రామాల్లోని తాజా పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించండి అని తెలిపారు. నార్పల మండల పరిధిలో జరిగిన మహిళ హత్య కేసును తక్కువ వ్యవధిలోనే ఛేదించిన అనంతపురం రూరల్ సబ్ డివిజన్ , శింగనమల సర్కిల్ పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఆర్ .విజయభాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, డీఎస్పీలు బి.శ్రీనివాసులు, సీఎం గంగయ్య, శివభాస్కర్ రెడ్డి, జి.ప్రసాదరెడ్డి, బి.వి శివారెడ్డి, మునిరాజా ( ఏ.ఆర్ ), ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, జిల్లాలోని సి.ఐ లు, ఆర్ ఐ లు, , పాల్గొన్నారు.

# మడకశిర టిడిపిలో అభ్యర్థి ఖరారు కాక పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ

**- రెండు వర్గాల్లో ఏ వర్గానికి టికెట్ దక్కుతుందోనన్న బెదురు చూపులో క్షేత్రస్థాయి క్యాడర్**





మడకశిర మేజర్ న్యూస్ : ఎన్నికల సమయం ఆసన్న మవుతున్న మడకశిర టిడిపిలో అభ్యర్థిని ఎంపికలో ఆ పార్టీ అధిష్టానం వడపోతలో తలమునక లవుతుండుగా ,ఎవరిని అభ్యర్థిత్వం ఎవరిని వరిస్తోందో సందిగ్ధత నెలకొని అటు పార్టీ శ్రేణుల్లోను, కార్యకర్తల్లో నరాలు తెగె ఉత్కంఠ కొట్టుచ్చినట్లు కనిపిస్తోంది. మరోవైపు ముందుగానే వైసిపి మడకశిర నియోజకవర్గ సమన్వయకర్తగా (పార్టీ అభ్యర్థి ) ఈరలక్కప్పను ప్రకటించడంతో ఆపార్టీ నేతలు ప్రచార బరిలో ప్రచారం హొరెత్తిస్తూ, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ ఉంటే, టిడిపిలో మాత్రం అభ్యర్థి ఖరారు కాకపోవ డంతో నిశ్శబ్దం తాండవిస్తోంది. ప్రధానంగా నియోజక వర్గంలో టిడిపిలో రెండు వర్గాలు నువ్వా, నేనా అన్నట్టు టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసుకుంటు వస్తున్నారు. ఒక వర్గంకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమ ల తిప్పేస్వామి ప్రాతినిధ్యం వహించి తన అనుయునికే టికెట్టు దక్కించుకొనేందుకు అమరావతిలో తిష్టవేసుకొని భగీరథ యత్నం చేస్తూ ఉన్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనకు గాని తన తనయుడు సునీల్ కు టికెట్ దక్కించుకోవాలన్న సంకల్పంతో పట్టు వీడని విక్రమార్కుడిలా రాష్ట్ర రాజధానిలో మకాం వేసుకొని తనదైన శైలిలో అధిష్టానాన్ని ఒప్పించుకొని అబ్యర్థిత్వం దక్కించు కోవాలన్న ఏకైక లక్ష్యంతో అమ రావతిలోనే మకాం వేసుకొని కూర్చోన్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ పార్టీ సైతం తమ అభ్యర్థిని ప్రకటించి సుధాకర్ ను రంగంలోకి దింపి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో రెండు ప్రధాన పార్టీలు టికెట్లు ప్రకటించేసి అభ్యర్థులను ప్రజాక్షేత్రంలోకి పంపేయడంతో ఆయా పార్టీల అభ్యర్థులు ప్రజల్లోకి చొచ్చుకుని వెళుతూ ప్రచార హొరెత్తెస్తుంటే , టిడిపిలో మాత్రం అభ్యర్థి ఎవరా అన్నది తెలక ఉత్కంఠతతో ఆ పార్టీ శ్రేణులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి అనుచర వర్గానికి చెందిన సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, లేదా యుటిఎఫ్ అధ్యక్షుడు( ఉపాధ్యాయుడు) బూతన్న ,పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. మాజీ ఎమ్మెల్యే ఈరన్న వర్గంలో ఈరన్న తోపాటు ఆయన తనయుడు సునీల్ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తు ప్రయత్ని స్తున్నారు. వీరు కాకుండా స్థానికేతరులు కూడా ఈ నియోజకవర్గంలో టికెట్ కోసం ముమ్మ రంగా ప్రయత్నిస్తు న్నారు. ఇరు వర్గాల్లో నూ తమకే టికెట్ వస్తుంది అంటూ ధీమా వ్యక్తం చేసుకుంటు వస్తున్నారు. ప్రధానంగా రాష్ట్ర ఉపాధ్య క్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి పార్టీ పదవులు అన్నీ కూడా తమ వర్గానికే కేటాయించేసుకొవడంతో, రాష్ట్ర , జిల్లా నాయకత్వంలో తాము పెద్దపీట వేసుకున్న నేపథ్యంలో తమకు కచ్చితంగా టికెట్ వస్తుందని ఘంటా పథంగా మనకే వస్తోందని ధీమాలో వుంటున్నారు. అందులోనూ జిల్లాస్థాయి సమావేశాలన్నీ కూడా తామే నిర్వహించాము కాబట్టి తమ వర్గానికే అభ్యర్థిత్వంతో వస్తుందని గుండుమల వర్గం భావిస్తున్నది. ఎన్టీఆర్ శత జయంతి వేడుకల నుండి, జిల్లా మైనార్టీ సమావేశాలు కానీ, నాయి బ్రాహ్మణ సమావేశాలు కానీ , తదితర జిల్లా కార్యక్ర మాలన్నీ కూడా ఈ నియోజ కవర్గంలో తామే నిర్వహించామని తూ తూ మంత్రంగా నిర్వహించే వారికి అదిష్టానం ఎలా ఇస్తుందన్న భావనలో వుంటువస్తున్నారు. అంతేకాకుండా మరో ప్రక్క ఎంపీ టికెట్ కూడా తమ నేత గుండుమల తిప్పే స్వామికి వస్తుందని కూడా ఆయన వర్గం ప్రచారం విస్తృతంగా చేస్తూ వస్తోంది. ఆ దిశగా గుండుమల తిప్పేస్వామి గట్టిగానే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే ఈరన్న వర్గం సైతం గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా పూర్తిస్థాయిలో పనిచేయక పోవడం వల్ల ప్రజల్లో ఉన్న సానుభూతిని, పార్టీ సీనియర్ నేతలందరు తన వెంటే వున్నారని విషయాన్ని అదిష్టానం దృష్టిలో పెట్టుకొని తిరిగీ తమ నేతకో, తనయునికో పట్టం కడతారని ఆ వర్గం నేతలు బాహాటంగా పేర్కొంటున్నారు.

ఒకవేళ తనకు రానీ పక్షాన తనయుడు సునీల్ కు టికెట్ ఇవ్వాలని పార్టీ అధిష్టానం వద్ద శతవిధాల ప్రయత్నిస్తునట్లు విశ్వసనీయ సమాచారం. మరోవైపు ఇరువర్గాల నేతలని సమన్వయం చేయడం కోసం స్థానికేతర అభ్యర్థులను రంగంలోకి దించితే రెండు వర్గాలు కలిసి పనిచేసే అవకాశం ఉంటుందని ఆ దిశగా కూడా అధిష్టానం ఆలోచిస్తున్నట్లు కూడా వాదనలు వినిపిస్తున్నాయి. మరి కొద్ది మంది ప్రభుత్వ ఉద్యోగులు సైతం స్వచ్ఛంద పధవి విరమణ చేసి టికెట్ కోసం ప్రయత్నిస్తున్న విషయం విదితమే. ఏది ఏమైనా టిడిపికి మాత్రం టికెట్ ఎంపిక అన్నది కత్తి మీద సాములాగా తయారైంది . ఈనేపథ్యంలోనే అభ్యర్థి ఎవరన్నది ఖచ్చితమైన సమాచారం అందించక పోవడంతో కార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొనివుండగా మరోప్రక్క స్తబ్దత కూడా నెలకొని వుండడం విశేషం.

# రాష్ట్ర ప్రజలకు ఉపయోగంలేని బడ్జెట్

**- జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర బడ్జెట్ కాదని.... సీఎం జగన్ వ్యక్తిగత బడ్జెట్ అని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత అన్నారు. బుధవారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 24వ రోజు అనం తపురం రూరల్ పంచాయతి బైరవనగర్ లో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమయ్యి సమస్యలు తెలుసు కొని ఈ విధంగా మాట్లాడారు... రాష్ట్రం అష్ట కష్టాల్లో ఉంటే ఎన్నికల ముందు ప్రవేశపెట్టే బడ్జెట్ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆర్థిక నిపుణులు,ప్రజలు భావించారని కానీ వారు నిరాశపడేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డొల్లతనంగా ఎన్నికలే లక్ష్యంగా బడ్జెట్ ను రూపొందించారు తప్ప రాష్ట్ర గతి,ప్రగతిని ఏమాత్రం పట్టించుకోలేదని ఆమె మండిపడ్డారు.. స్పష్టమైన అభివృద్ధి నమూనాను ఆవిష్కరిస్తారని ఆశించిన వారికి బడ్జెట్ నిరుత్సాహపరిచిం దని దుయ్యబట్టారు. రాష్ట్ర గతిని మార్చి ఆంధ్ర ప్రదేశ్ ను స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా మార్చాలం టే జనసేన టీడీపీ పార్టీలకు ప్రజలు ఓటు వేసి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమం

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ పరిధిలోని పివిఆర్ గ్రాండ్ నందు నేడు వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వైఎస్ ఆర్సిపి నాయకులు హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు. సమావేశానికి లబ్ది దారులు అధిక సంఖ్యలో పాల్గొనా లని కోరారు.

# రైతులను నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రైతులను నిరాశపరిచేలా బుధవారం రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. పంటనష్ట పరిహారం గురించి మాట్లాడకపోవడం, కరువు పరిస్థితులు లేవని చెప్పడం దుర్మార్గమాన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే గత ఖరీఫ్ లో వర్షాలు రాక పంటలు పోలాల లోనే ఎండిపోతే జిల్లాలో 31 మండలాలకు కాను 28 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వ ప్రకటించిందని, పంట నష్టపోయిన రైతులు అందరికీ పంట నష్ట పరిహారం ఇస్తామని చెప్పి రూ. 215 కోట్ల పంట నష్టం జరిగినట్లు ప్రభుత్వానికి రాష్ట్ర జిల్లా అధికారులు నివేదిక పంపారు కానీ పరిహారం మాత్రం ప్రకటించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నదన్నారు. బడ్జెట్లో ధరల స్థిరీకరణ నిధిని 3 వేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేశామని చెప్పారు తప్ప ఎంత ఖర్చు చేసింది చెప్పకపోవడం ధరల స్థిరికరణ వల్ల ఏ పంటను జిల్లాలో కొనుగోలు చేసినది లేదన్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయింపులు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

# ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న పుంగనూరు పోలీసులు



తాడిపత్రి మేజర్ న్యూస్: ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న పుంగనూరు పోలీసుల తీరును తాడిపత్రి నియోజవర్గం ఇంచార్జ్ డాక రాజు బుధవారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాయకుడు బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ని ఎదుర్కోలేకే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓటమి భయంతో పోలీసులు అడ్డుపెట్టుకొని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. కర్ణాటక నుంచి పోలీసులే అక్రమంగా మద్యం తెచ్చి గడియారాల్లో పెట్టి అక్రమకేసులు పెట్టిన పోలీసులు ధైర్యంగా ఎదుర్కోలేక ఇంతటి నీచానికి దిగజారుతున్నారని మండిపడ్డారు. పుంగనూరు పోలీసులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తొత్తుగా వ్యవహరిస్తున్నారు అన్నారు.ఇదేవిధంగా కొనసాగితే రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ ల అందరూ రోడ్డు మీదికి వచ్చి ఉద్యమాలు చేయవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని ఇంటికి పంపడానికి చిత్తూరు జిల్లా ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# ఆహార సంరక్షణపై విద్యార్థినులకు అవగాహన




ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులకు బుధవారం ఆరోగ్య సంరక్షణ పై నైపుణ్యం కలిగి ఉండడం ఎంతో అవసరం అని ప్రిన్సిపాల్, ట్రైనర్ గంగాభవానిలో అవగాహన కల్పిం చారు. మండల కేంద్రంలోని ఓ బేకరీ నందు కేకు బ్రెడ్డు తయారీల పై ప్రత్య క్షంగా అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## ఛేంజ్ ఫర్ సొసైటీ టీం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

రాయదుర్గం టౌన్ న్యూస్ : రాయదుర్గం స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు బి. యం. నాదల్ సహాయసహకారాలతో ఉచిత భారీ వైద్య శిబిరం ఈనెల 9న పట్టణంలోని తీర్ బజార్ వద్ద ఉన్న ఆర్యవైశ్య కళ్యాణమండపంలోని నిర్వహించనున్నట్లు, సమస్యతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,రాయదుర్గం ఐదు మండలాల ప్రజలకు ఇది ఒక సువర్ణవకాశమని బుధవారం స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు నాదల్ తెలిపారు. ఈ శిబిరంలో ఈ క్రింది చికిత్సలు అన్ని ఉంటాయని అన్నారు. ఉచితంగా చేయు కంటి పరీక్షలు, అనుభవం కలిగిన వైద్య నిపుణులచే చికిత్సలు, కంటి ఆపరేషన్లు, అధునాతన లెన్స్ అమరిక,ఆపరేషన్ లకు వెళ్ళు వారికి ఆసుపత్రి సహకారంతో ఉచిత బస్సు మరియు భోజన సౌకర్యం, ఆపరేషన్లు పూర్తి అయిన తర్వాత మరల ఎనిమిది రోజుల తర్వాత చికిత్సలు. ఎంప్లాయిస్ హెల్త్ కార్డు ద్వారా కంటి ఆపరేషన్లు ఉచితంయబడునని, ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. ఉచితంగా చేయు గుండె పరిక్షలు, వైద్య నిపుణులచే చికిత్సలు /ఆపరేషన్లు, గుండె నొప్పి /ఛాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలగడం,ఛాతీ ఈసీజీ, 2డి ఎకో, టి యం టి డాక్టర్ సలహా మేరకు మాత్రమే ఉచితంగా చేయు ఎముకల చికిత్సలు, మోకాళ్ళ నొప్పులు, భుజము నొప్పులు, మొడిమ నొప్పులు తదితర చికిత్సలు అవసరం అయితే ఆపరేషన్లు.. ఉచిత థైరాయిడ్ చికిత్సలు,ఇతర సాధారణ చికిత్సలు,ఈ ఉచిత చికిత్సలు, ఆపరేషన్ల కు వచ్చు వారుతమ ఒరిజినల్.... ఆధార్ కార్డు తెల్ల రేషన్ కార్డు ,రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు, ఆరోగ్య శ్రీ కార్డు,రెండు జతల బట్టలు తమ వెంట తీసుకో రాగలరు తెలిపారు... కోవిడ్ నిబంధనలు ఖచ్చితంగా పాటించవలేను, అందరూ కూడా ఖచ్చితంగా మాస్క్ ధరించవలేను, సామాజిక దూరం పాటించాలని తెలిపారు.

## వైఎస్ఆర్సీపీ గెలుపు కోసం అందరం కృషి చేద్దాం...ఆలూరు

**– నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు**



.గార్లదిన్నె మేజర్ న్యూస్ :రానున్న ఎన్నికల్లో జగనన్నని మరోసారి ముఖ్య మంత్రిని చేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు అన్నారు. గార్లదిన్నె మండల కేంద్రం లోని , జంబులదిన్నె, ఓబుళాపురం, పాపినేపాళ్యం, గుడ్డాలపల్లి, సిరివరం, కల్లూరు, ఇల్లూరు గ్రామాల్లో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యతో కలిసి పర్యటించారు. గ్రామాల్లో వైఎస్ఆర్సీపీ శ్రేణులు హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకుల ఇళ్లకు వెళ్లి పలకరిస్తూ, జగనన్న మాత్రమే పేదల పక్షపాతి అని, ఈ సంక్షేమం కొనసాగాలంటే అది ఆయన వల్లే సాధ్యం అని వారికి వివరించారు. ఎం. వీరాంజినేయులు మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధే జగనన్న సంకల్పం అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం వివిధ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారన్నారు. ఇలాంటి సంక్షేమ పాలన మళ్లీ మనకి అందాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి ఎంపీపీ వెంకట్ నారాయణ సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మ్యోహన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అనధికారికంగా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో అనాధికారికంగా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ ఆఫీస్ వద్ద ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్, టౌన్ ప్రధాన కార్యదర్శి కే సాయి కిరణ్ మాట్లాడుతూ నగరంలో రెండో రోడ్డులో ప్లాస్మా కోచింగ్ సెంటర్ , టవర్ క్లాక్ వద్ద విశ్వంబర కోచింగ్ సెంటర్ పేరుతో ఎటువంటి పర్మిషన్ లేకుండా కేవలం ఇంటర్మీడియట్ విద్యార్థులే లక్ష్యంగా ఇంటర్మీడియట్ తర్వాత నిర్వహించే ( నీట్, ఐఐటి) ప్రభుత్వ ఎగ్జామ్స్ లక్ష్యంగా చేసుకుని లక్షల రూపాయలు వసూలు చేస్తూ ఇంటర్మీడియట్ విద్యను విద్యార్థులకు దూరం చేస్తున్నాయన్నారు. కోచింగ్ సెంటర్లలో విద్యార్థులను చేర్పించుకొని ఇంటర్మీడియట్ ఏదో ఒక కళాశాలతో ఒప్పందం కుదుర్చుకొని ఎగ్జామ్స్ మాత్రమే మీ కళాశాలలో రాస్తారని, మిగిలిన కోచింగ్ మొత్తం మా కోచింగ్ సెంటర్ లో విద్యార్థి చదువుకుంటాడని చెప్పి ఇంటర్మీడియట్ కళాశాలతో ఒప్పందం కుదుర్చుకొని రెండు సంవత్సరాల తర్వాత ఆ కళాశాల నుంచి టిసి విద్యార్థికి ఇప్పించేలాగా ఒక్కొక్క విద్యార్థితో సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆ కళాశాలకి కట్టించే విధంగా ఒక ఒప్పందం కుదుర్చుకొని విద్యార్థులతో లక్షల రూపాయలు కట్టించుకున్నారని మండిపడ్డారు. కోచింగ్ సెంటర్లను ప్రోత్సహిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు కళ్యాణ్, అరుణ్ ,నరేష్ ,చైతన్య, తౌషిప్, గోపాల్, బాలు, పోతున్న ,భరత్, పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారులు బాధ్యతగా పనిచేయాలి

### –ఎన్నికల కమీషన్ సూచనలను వంద శాతం తూచా తప్పకుండా పాటించాలి

### – బిప్రీ పోల్, పోలింగ్ రోజు చేపట్టాల్సిన యాక్టివిటీలను జాగ్రత్తగా చేపట్టాలి

### – పోలింగ్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి –జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**
ఎన్నికల ప్రక్రియలో సెక్టోరియల్ అధికారుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అత్యంత బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. అనంతపురం నగరంలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో బుధవారం ఎన్నికలపై సెక్టోరియల్ అధికారులు, సెక్టోరియల్ పోలీస్ అధికారులు, ఈఆర్ఓలు, ఏఎల్ఎంటిలు, తహసీల్దార్ లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, మున్సిపల్ కమిషనర్ మేఘ స్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, అడిషనల్ ఎస్పీ విజయ్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారులు, సెక్టోరియల్ పోలీస్ అధికారులు ఎన్నికల కమీషన్ సూచనలను 100 శాతం తూచా తప్పకుండా పాటించాలన్నారు. సెక్టోరియల్ అధికారులు, సెక్టోరియల్ పోలీస్ అధికారులు ప్రీ పోల్, పోలింగ్ రోజు చేపట్టాల్సిన యాక్టివిటీలను జాగ్రత్తగా చేపట్టాలన్నారు. అధికారులు పోలింగ్ కు ముందు చేపట్టాల్సిన యాక్టివిటీల్లో భాగంగా వారి వారి పోలింగ్ ఏరియా, పోలింగ్ స్టేషన్లను పరిశీలించాలన్నారు. దీని ద్వారా సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు, పోలింగ్ స్టేషన్లు ఎంత దూరంలో ఉన్నాయి, ఎక్కడి నుంచి పోలింగ్ కోసం వస్తున్నారు అనే క్షేత్రస్థాయి వాస్తవికత తెలుస్తుందన్నారు. అధికారులు వారు అందించాల్సిన రిపోర్టులను వారే అందించాలని, ఎన్నికల ప్రణాళిక అనేది ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వారిగా బిఎల్వోలు ఎవరెవరున్నారో తెలిసి ఉండాలని, సెక్టోరియల్ అధికారులు, సెక్టోరియల్ పోలీస్ అధికారులు బిఎల్వోలతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, దీని ద్వారా సమాచారం తెలియజేయవచ్చన్నారు. ఆర్వోలు సెక్టోరియల్ అధికారులతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, అనంతపురం జేఎన్టీయూలో ఏర్పాటు చేయనున్న రిసెప్షన్ కేంద్రాలు ఎక్కడున్నాయో చెక్ చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల రూట్స్ ను పరిశీలించాలన్నారు. సెక్టోరియల్ అధికారులు ప్రీపోల్ కు సంబంధించి పోలింగ్ ఏరియా, పోలింగ్ కేంద్రాలు, బిఎల్వోలు, ఓటర్ జాబితా ఎవరు అనేది తెలుసుకోవాలన్నారు. వారి పరిధిలోని 80 ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజన్స్, ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ (నడవలేని స్థితిలో ఉన్నవారు/ అనారోగ్య పరిస్థితి ఉన్నవారి) వివరాలు తెలుసుకోవాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా ఉందని, 2014, 2019 ఎన్నికల్లో ఏ ఏ పోలింగ్ స్టేషన్లలో తక్కువగా ఓటింగ్ నమోదయింది అన్న దానిపై తనిఖీ చేయాలన్నారు. జనవరి 1, 2024 వ తేదీకి 18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదు కాని వారిని ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. ఎందుకు ఓటింగ్ శాతం తక్కువగా ఉంది అనేదానిపై దృష్టి సారించాలన్నారు. పోలింగ్ స్టేషన్లోకు సంబంధించి క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్లలో వీడియోగ్రఫీ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల హెడ్మాస్టర్లు, ప్రిన్సిపల్స్ ఫోన్ నెంబర్లు తెలుసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏ ముఖ్యమైన సమాచారం ఉన్న ఆర్వోకి మరియు జిల్లా ఎన్నికల అధికారికి అందించాలన్నారు. సమాచారం ఎవరికి ఇవ్వరాదన్నారు. ఎన్నికల విధులు అత్యంత శ్రద్ధతో చేపట్టాలన్నారు. ఎన్నికల్లో వాలంటీర్లకు ఎలాంటి పని అప్పగించరాదన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని, ఎక్కడా ఒక చిన్న తప్పు జరగరాదని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా పని చేయాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఫర్నిచర్, త్రాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, ప్రత్యేక క్యూలైన్లు, ఇలా అన్ని వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లు ఓటు వేయడానికి వచ్చినప్పుడు వారికి అవసరమైన వసతులు కల్పించాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ ని గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఏర్పాటు చేయాలని, ఏ పోలీస్ స్టేషన్లో ఓటు వేయాలనేది ఓటర్లకు తెలపాలన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లు తనిఖీ చేసి 100 శాతం వసతులు ఉన్నాయా లేదా అనేది చూడాలన్నారు. అవసరమైన చోట పనులు చేపట్టాలని, పనులు పూర్తయ్యే వరకు మానిటర్ చేయాలని, మూడుసార్లు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసినట్లు ఆర్వోకి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. ఆర్వోలు వచ్చే శుక్రవారం సెక్టోరియల్ అధికారులకు ఈవీఎం డెమోనిస్ట్రేషన్ పై శిక్షణ ఇవ్వాలన్నారు. ఈవీఎం మ్యాన్యువల్, సెక్టోరియల్ హ్యాండ్ బుక్ ని, పిఓ హ్యాండ్ బుక్ ని పూర్తిగా చదివితేనే సందేహాలు నివృత్తి చేసుకోగలుగుతారన్నారు. అన్ని వివరాలను హ్యాండ్ బుక్ లలో ఇచ్చారని, ప్రతి ఒక్కరూ పూర్తిగా చదవాలన్నారు. శిక్షణా కార్యక్రమాలను సీరియస్ గా వినాలన్నారు. జాగ్రత్తగా వల్నరబుల్, క్రిటికల్ ఏరియాలను మ్యాపింగ్ చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎక్కడ సమస్యాత్మక ప్రాంతాలు ఉన్నాయి అనేది గుర్తించి, వాటి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేది ఎంతో ముఖ్యం అన్నారు. ఎన్నికల కమీషన్ హోమ్ ఓటింగ్ ప్రక్రియను ప్రవేశపెట్టిందని, సీనియర్ సిటిజెన్లు, ఇతరులు ఇంటి వద్ద ఓటు వేసుకునే విధంగా చూడాలన్నారు. అధికారులంతా సూచనలను అర్థం చేసుకోవాలని, ఏమైనా సందేహాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మాట్లాడుతూ ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారుల పాత్ర ముఖ్యమైందన్నారు. సెక్టోరియల్ పోలీస్ అధికారులు సీజర్స్, ఎఫ్.ఎస్.టి, ఎంసిసి, స్టాటిక్ సర్వే లెన్స్ టీమ్లను ఏర్పాటు చేస్తుంటారన్నారు. ఎంసిసి కోడ్ అమలుపై దృష్టి పెట్టాలన్నారు. అనుమతులు లేకుండా ప్రచారం చేయడం, డబ్బు పంపిణీ లాంటివి అరికట్టాలని, సెక్టోరియల్ అధికారులకు కేటాయించిన సెక్టర్ లో ఎలాంటి గొడవలు జరుగుతోంది అనేది ఎంసిసి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సీజర్ పంచనామా, రికవరీ పంచనామా జాగ్రత్తగా చేయాలన్నారు. అధికారులంతా చాలా సీరియస్ గా పని చేయాలన్నారు. అధికారులకు ఏవైనా సందేహాలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు ప్రతి పోలింగ్ స్టేషన్ ని తప్పకుండా తనిఖీ చేయాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో 8 రకాల వసతులు కల్పించారా లేదా అనేది చూడాలని, అన్ని వివరాలను తహసిల్దార్లకు, ఎంఈఓలకు, మున్సిపల్ కమిషనర్లకి తెలియజేసి అవసరమైన చోట పనులు చేపట్టాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ నుంచి ప్రతి పోలింగ్ స్టేషన్ కి ఎంత సమయం పడుతుంది అనేది గుర్తించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రానికి జాగ్రత్తగా రవాణా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు పేరు నంబర్ వేయాలన్నారు. అధికారుల మధ్య సమాచార లోపం ఉండరాదని, అందరితో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సెక్టోరియల్ అధికారులు, సెక్టోరియల్ పోలీస్ అధికారులు ఎన్నికల్లో ఏం చేయాలి, ఏం చేయకూడదు అనే అంశాలపై జాయింట్ కలెక్టర్, డిఆర్డిఎ పిడిలు కూలంకుశంగా శిక్షణను ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్డీఓలు గ్రంధి వెంకటేష్, రాణి సుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, ఈఆర్ఓలు, సెక్టోరియల్ అధికారులు, సెక్టోరియల్ పోలీస్ అధికారులు, ఏఎల్ఎంటిలు, తహసీల్దార్లు, ఎస్డీపిఓలు, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు

## ఇంటి పైనుంచి పడి వ్యక్తి మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని నారాయణ పురం పంచాయతీలో ప్రమాదవశాత్తు ఇంటి పైనుంచి పడి నారాయణపురం కు చెందిన అనిల్ (45) అనే వ్యక్తి మృతి చెందాడు. బుధవారం రాత్రి ఇంటి పైనుంచి ఒక్కసారిగా ప్రమాదవశాత్తు కింద పడగా తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతనిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యుల అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి నాలుగో పట్టణం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి..

## – సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ వెంకటరత్నమ్మ



లేపాక్షి మేజర్ న్యూస్:– మండల వ్యాప్తంగా ఉన్న జగనన్న కాలనీలలో ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని,వేసవికాలంలో నీటి కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ వెంకటరత్నమ్మ అధికారులను ఆదేశించారు.మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం నాడు మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటరత్నమ్మ మాట్లాడుతూ మండలానికి 1359 ఇల్లు మంజూరు కాగా అందులో 498 ఇండ్లు మాత్రమే పూర్తి అయ్యాయని మిగిలిన ఇల్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి శ్రీలత మాట్లాడుతూ ఫిబ్రవరి 15 లోపల ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని, స్పిన్క్లర్స్ ,డ్రిప్ పరికరాల కోసం స్థానిక ఆర్ బి కే కేంద్రాలలో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా లేపాక్షి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించారని పంట నష్టపరిహారం కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. మెడికల్ ఆఫీసర్ వెంకట చిరంజీవి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 5వేలకు పైగా జగనన్న ఆరోగ్య సురక్ష కింద వైద్య పరీక్షలో నిర్వహించామన్నారు. వివిధ వ్యాధుల గురించి తెలియజేస్తూ ప్రజాప్రతినిధులు తమకు సహకరించాలన్నారు. మండల ఇంజనీర్ హనుమే నాయక్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 12 గ్రామ సచివాలయాలు ఉండగా ఐదు సచివాలయాలు పూర్తి అయ్యాయని, 12 ఆర్ బి కే కేంద్రాలలో 11 ఆర్ బి కే కేంద్రా లు పూర్తి అయ్యాయని అదేవిధంగా 7 ఆరోగ్య కేంద్రాలకు గాను 2 పూర్తి అయినట్లు తెలిపారు. కొన్ని శాఖల అధికారులు గైరు హాజరము అవడంతో ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ లీలావతి,సిడిపిఓ రెడ్డి రమణమ్మ, తాసిల్దార్ బాల నరసింహులు, ఎంపీడీవో వాస్తదేవ్ గుప్తా,సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే

## ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదు..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పరిటాల కుటుంబం పై ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, అతని సోదరులు చెప్పారని ఆ పార్టీలోని బీసీ వైసిపి నాయకులు అనవసర విమర్శలు, తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలే రాజకీయ భవిష్యత్తు లేకుండా గుణపాఠం చెప్తారని టిడిపి ఆత్మకూరు మండల కార్యదర్శి బోయ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ మాజీ మంత్రులు పరిటాల రవీంద్ర, పరిటాల సునీతమ్మలు టిడిపి హయాంలో బీసీలకు ఎంతో ప్రాధాన్యత కల్పించారని తెలిపారు. ఎంతోమందిని రాజకీయ నాయకులుగా ఉన్నత పదవులు కల్పించి రాజకీయ భవిష్యత్తు కల్పించిన ఘనత వారిది అన్నారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరులు వద్ద ఉన్న రౌడీ నాయకులు, పెత్తందారి వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల సొమ్మును కొల్లగొట్టాలని చూస్తే ప్రజల పక్షాన పరిటాల కుటుంబం పోరాటానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. పరిటాల కుటుంబం చేసిన అభివృద్ధిపై ఎప్పుడు ఎక్కడైనా చర్చకు సిద్ధమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వీనర్ మనోరంజని, సాధికారిక నియోజకవర్గ వాల్మీకి కందుల ఓబులు, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు వెంకటేశు, ఓబుల్ పతి, బొమ్మయ్య, టిడిపి నాయకులు గోపి, రామదాసు, అక్కులప్ప, గాలి నరసింహులు, నరసింహారెడ్డి, గ్యాస్ శ్రీనివాసులు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.